

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

పసుపు జెండా సత్తా చాటిన వెంకటాపురం
- గ్రామం మొత్తానికి టీడీపీ సభ్యత్వం
- రికార్డు సృష్టించిన మాజీమంత్రి పరిటాల సునీత

9

# రెండేళ్లలో పోల'వరం'!

- 2026 అక్టోబరుకు ప్రాజెక్టు పూర్తే లక్ష్యం
- అందుకు దశలవారీ లక్ష్యాల కార్యాచరణ
- టైమ్‌లైన్‌కు ముందే పనులు పూర్తిచేసేలా చర్యలు
- 2025 ఏప్రిల్ నాటికి 400 ఎకరాల భూసేకరణ లక్ష్యం
- అందుకు, సమర్ధ అధికారికి ప్రత్యేక బాధ్యతలు
- పోలవరం ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించిన ముఖ్యమంత్రి
- పోలవరం.. ఏపీకి జీవనాడి అంటూ వ్యాఖ్య

2



## మితిమీరిన భద్రత వద్దు

ప్రజలకు దగ్గరగా ఉంటా: సీఎం 6



## మూడేళ్లలో అమరావతి

- శరవేగంగా ప్రజా రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం
- 43వ సీఆర్డీఏ భేటీలో రూ.24,276 కోట్లకు ఆమోదం..
- రాజధాని పనులకు ఇప్పటికి రూ.45,249.24 కోట్లకు ఆమోదం
- సాంకేతిక, న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్తున్నాం
- రాజధాని రైతుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తాం
- మున్సిపల్, పట్టణాభివృద్ధి మంత్రి పి. నారాయణ వెల్లడి

4

## ప్రజారోగ్య వ్యవస్థలో ఆధునిక టెక్నాలజీ



- మంత్రి నారా లోకేష్ యోచన
- రియల్ టైమ్‌లో రోగుల ట్రాకింగ్, పర్యవేక్షణ, నిరంతర సంరక్షణ
- మరింత మెరుగైన చికిత్స
- కోలార్‌లోని టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి బృందం

3

### ఒకే జిల్లా.. ఒక ఉత్పత్తిని విస్తరించాలి

- పరిశ్రమల స్థాపనకు పెద్దఎత్తున ప్రణాళికలు
- జాబ్ ఫస్ట్ విధానంతో కొత్త పాలసీలు
- ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖల మంత్రి కె.శ్రీనివాస్
- చంద్రబాబు అంటేనే బ్రాండ్: మంత్రి సవిత

- వివరాలు 5లో..




## చంద్రబాబుతో పవన్ భేటీ

రాజకీయ, అభివృద్ధి అంశాలపై చర్చ 5

## విజన్ గురించి ప్రిజనరీకి ఎలా తెలుస్తుంది?

- విజన్-2020ని ఎగతాళి చేసినోళ్లే నేడు ఫలితాలు అనుభవిస్తున్నారు
- సీఎం చంద్రబాబు గురించి, విజన్ గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌కి లేదు
- మంత్రి కొల్లు రవీంద్ర మండిపాటు

6

జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల..

## పనుల్లో వేగం పెంచాలి

- భూసేకరణ, అటవీ అనుమతులు త్వరితగతిన కొలిక్కితేవాలి
- 2026, డిసెంబర్ నాటికి పనుల పూర్తి లక్ష్యంగా పెట్టుకోవాలి
- అధికారులకు మంత్రి జనార్ధన్ రెడ్డి ఆదేశం
- పనుల పురోగతిపై టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్ష

11

## సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ విజయ దుందుభి

- కొట్టుకు పోయిన వైసీపీ
- ఓటమి భయంతో ఎన్నికల బహిష్కరణ డ్రామా
- పులివెందులలోనూ పరాభవం
- 1978 తర్వాత తొలిసారి టీడీపీ విజయం, అదీ ఏకగ్రీవం
- కడపలో ఫలించని వైసీపీ నేతల కుట్రలు

- వివరాలు 7లో..

## విజన్ అంటే ఏమిటో తెలుసా జగన్‌రెడ్డి?

- సంపదను సృష్టించడం రాదు.. దోచేయడమే తెలుసు
- చంద్రబాబు ట్రేడ్‌మార్క్ సంపద సృష్టి.. పేటెంట్ విజన్
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం

9

## ఫొటోలను మార్ఫింగ్ చేసి లైంగిక వేధింపులు

- పోలీసులు నిందితుడికి అండగా ఉన్నారు
- కంచికచర్ల చెందిన బాధిత మహిళ ఆవేదన
- న్యాయం చేయాలని ప్రజావినతుల్లో ఫిర్యాదు

8

# రెండేళ్లలో పోల'వరం'!



- 2026 అక్టోబరుకు ప్రాజెక్టు పూర్తే లక్ష్యం
- అందుకు దశలవారీ లక్ష్యాల కార్యాచరణ
- టైమ్‌లైన్‌కు ముందే పనులు పూర్తిచేసేలా చర్యలు
- 2025 ఏప్రిల్ నాటికి 400 ఎకరాల భూసేకరణ లక్ష్యం
- అందుకు, సమర్థ అధికారికి ప్రత్యేక బాధ్యతలు
- పోలవరం ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించిన ముఖ్యమంత్రి
- పోలవరం.. ఏపీకి జీవనాడి అంటూ వ్యాఖ్య



ఏలూరు/ పోలవరం (చైతన్య రథం): పోలవరం ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితులలోనూ 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడించారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ప్రాజెక్ట్‌ను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026 అక్టోబర్‌కు పూర్తి చేస్తామన్నారు. డయాఫ్రమ్ వాల్, ఈసిఆర్ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి 2న చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026 మార్చికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025 డిసెంబర్‌కు పూర్తి చేయాలని కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసిఆర్ఎఫ్ గ్యాప్ -1 పనులు ఫిబ్రవరి 2026నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్‌లోగా పూర్తి చేస్తామన్నారు. కానీ, అంతకంటే ముందుగానే పూర్తి చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్ పనులను 2026 మే, జూన్ నాటికి పూర్తిచేస్తే ఒక సీజన్‌ను కోల్పోకుండా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్‌లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026 జూన్‌లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026 జూన్‌నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులకు అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించినట్టు చెప్పారు.

2014 నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3.84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో రూ.2400 కోట్ల రూపాయలు దుర్వినియోగమయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41.15 మీటర్ల ఎత్తు నిర్మాణానికి రూ.12వేల 157 కోట్లు సాధించామన్నారు. వాటిలో రూ.2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో 7 లక్షల 27 వేల ఎకరాలు కొత్త ఆయకట్టుతో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగావాట్ల విద్యుత్‌తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23టీఎంసి నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. నదులు అనుసంధానంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించామన్నారు. అదేవిధంగా కృష్ణానది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలకు, గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద బనకచర్లకు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉత్తరాంధ్రకు సంబంధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు కరవురహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు. 2014 -19 ప్రాజెక్టు అభివృద్ధి కొరకు పగలు రాత్రి తేడా లేకుండా పనిచేశానని, ప్రాజెక్ట్‌ను క్షేత్రస్థాయిలో 28సార్లు పరిశీలించి, 82సార్లు వర్చువల్‌గా సమీక్షించామన్నారు.

అప్పర్, లోయర్ డాం గ్యాప్ -1, గ్యాప్ -2లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల రూ.2400 కోట్లు అదనంగా ఖర్చవుతుందన్నారు. అప్పట్లో రు.440 కోట్లతో పూర్తిచేస్తే, ఇప్పుడు దయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. సాండ్ ఫిల్లింగ్‌కి రు.350 కోట్లు అవుతుందన్నారు. దీనివలన రూ.2400 కోట్ల అదనపు ఖర్చు తేలిందన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధుల వస్తే.. జగన్ సర్కారు రూ.2342 కోట్ల నిధులను మళ్లించిందని చంద్రబాబు దుయ్యబట్టారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79 శాతం పూర్తయ్యాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంపై నిపుణులతో 2 రోజులు వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. దయాఫ్రమ్ వాల్ నిర్మాణం కొద్దిగా పూర్తి కావాల్సి ఉందని, తరవాత వచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్ట్ కాంట్రాక్టర్‌ను మార్చివేయడంతో సకాలంలో పనులు పూర్తికాక, 2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా దయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు.

మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్, ఎమ్మెల్యేలు చిర్రీ బాలరాజు, కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాక్రిష్ణయ్య, (చంటి), బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు.







చైతన్యరథం

# ప్రజారోగ్య వ్యవస్థలో ఆధునిక టెక్నాలజీ

- మంత్రి నారా లోకేష్ యోచన
- రియల్ టైమ్‌లో రోగుల ట్రాకింగ్, పర్యవేక్షణ, నిరంతర సంరక్షణ
- మరింత మెరుగ్గా రోగులకు చికిత్స
- కోలార్‌లోని టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి బృందం




కోలార్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య వ్యవస్థల్లో అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా వినూత్న విధానాలను ప్రవేశపెట్టి వైద్య సేవలను మెరుగు పరచటమే ధ్యేయంగా రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన నేతృత్వం లోని ఉన్నతస్థాయి బృందం సోమవారం కర్ణాటకలోని కోలార్‌లో ప్రైమరీ, సెకండరీ హెల్త్‌కేర్‌పై ఏర్పాటైన టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ (డిఐఎన్‌సి)ని సందర్శించింది. వైద్య సేవల్లో డిఐఎన్‌సి తీసుకు వచ్చిన విప్లవాత్మక విధానాలను తెలుసుకుంది. ఈ బృందంలో ఏపీ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్య మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈఓ, సీఎం సాయికాంత్ వర్మ ఉన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య వ్యవస్థలను మెరుగుపరచడానికి వినూత్నమైన, ఆరోగ్య సంరక్షణ విధానాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఆధునిక సాంకేతికతతో కూడిన వైద్య సంరక్షణ కార్యక్రమాలను అమలుచేసేందుకు కృత నిశ్చయంతో ఉన్న మంత్రి లోకేష్.. ఈ రంగంలో ఇప్పటికే విజయం సాధించిన కోలార్ డిఐఎన్‌సిని సందర్శిం చారు. ఇక్కడ అమలవుతున్న విధానాలను ఏపీలోనూ అమలు చేసి రాష్ట్ర ప్రజలకు అత్యాధునిక, మెరుగైన వైద్యసేవలు అందించేందుకు మంత్రి లోకేష్ యోచిస్తున్నారు.

సమగ్ర ఆరోగ్య సేవల్లో డిఐఎన్‌సీ తీసుకువచ్చిన అత్యాధునిక విధానాలను, ప్రభుత్వ ఆరోగ్య కార్య క్రమాలపై వాటి ప్రభావం గురించి మంత్రి లోకేష్ బృందానికి టాటాఎండీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ గిరీష్ కృష్ణమూర్తి వివరించారు. దీనిపై ఏర్పాటు చేసి న ప్రదర్శనలను మంత్రి లోకేష్ బృందానికి చూపించి, వాటి గురించి వివరంగా తెలియజేశారు. పునరుత్పత్తి, పిల్లల ఆరోగ్యం, నాన్-కమ్యూనికబుల్ వ్యాధుల (ఎన్‌సీడీ) నిర్వహణ,మానసిక ఆరోగ్యకేసుల చికిత్సలో డిఐఎన్‌సీ ద్వారా అమలు చేస్తున్న అత్యాధునిక విధా నాల గురించి వివరించారు. డిఐఎన్‌సీ ద్వారా రియల్ టైంలో రోగుల ట్రాకింగ్, పర్యవేక్షణ, నిరంతర సంరక్షణ, సమన్వయం, మెరుగైన వైద్యసేవలు అంది స్తున్నామని చెప్పారు. హై-రిస్క్ గర్భాలు, ఎన్‌సీడీలు, మానసిక ఆరోగ్య కేసుల చికిత్సలో డిఐఎన్‌సీ ప్రభా వాన్ని, ఆరోగ్య సేవలను అందించటంలో డిఐఎన్‌సీ సామర్థ్యాన్ని వివరించారు.

అనంతరం నారా లోకేష్ బృందం వేమ్‌గల్‌లోని ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం (పీహెచ్‌సీ)లో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. డిఐఎన్‌సి ద్వారా ఓపీ విధానం, రిఫరల్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తున్న విధానం గురించి తెలుసుకున్నారు. ఇక్కడ అమలు చేస్తున్న సరికొత్త విధానాలతో తల్లి ఆరోగ్య సంరక్షణ, ప్రసవానంతర చికిత్స, గర్భిణుల కోసం లామేజ్ సెషన్‌ల వంటి వినూత్న కార్యక్రమాల వివరాలు తెలుసుకున్నారు.

తరువాత శెట్టిహళ్లిలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో సబ్ సెంటర్లు, పీహెచ్‌సీల మధ్య సమన్వయం ఎలాంటి ఇబ్బందులూ లేకుండా జరుగుతుండటాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. అక్కడ పనిచేస్తున్న ఆషాలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అత్యాధునిక డిజిటల్ పరికరాలు వాడుతుండటం, సబ్ సెంటర్లలో డాక్టర్ సంప్రదింపులు, ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లు, ఇమ్యునైజేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌లో అత్యాధునిక విధానాలు అమలవుతున్న విషయం తెలుసుకున్నారు.









# మూడేళ్లలో అమరావతి

- శరవేగంగా ప్రజా రాజధాని నిర్మాణం పూర్తి చేస్తాం
- 43వ సీఆర్డీఏ భేటీలో రూ.24,276 కోట్లకు ఆమోదం..
- రాజధాని పనులకు ఇప్పటికి రూ.45,249.24 కోట్లకు ఆమోదం
- సాంకేతిక, న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్తున్నాం
- రాజధాని రైతుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తాం
- మున్సిపల్, పట్టణాభివృద్ధి మంత్రి పి. నారాయణ వెల్లడి

అమరావతి (చైతన్య రథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగిన సీఆర్డీఏ 43వ అథారిటీ సమావేశంలో అమరావతి రాజధానికి సంబంధించి ట్రంక్ రోడ్లు, లేఅవుట్‌లు, ఐకానిక్ భవనాల నిర్మాణాలకు రూ.24,276 కోట్లకు ఆమోదం లభించిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పి.నారాయణ వెల్లడించారు. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇప్పటివరకు జరిగిన గత 4 సీఆర్డీఏ అథారిటీ సమావేశాల్లో మొత్తంగా రూ.45,249.24 కోట్లకు ఆమోదం లభించిందన్నారు. అసెంబ్లీని 103 ఎకరాల్లో, 250 మీటర్ల ఎత్తులో 11.22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాలు లేని మిగతా రోజుల్లో ప్రజలు అసెంబ్లీ భవనంపైనుంచి రాజధానిని తిలకించే సౌకర్యం కల్పిస్తామన్నారు.

హైకోర్టు భవనాన్ని 20.32 లక్షల చదరపు అడుగులు, 42 ఎకరాల్లో 55 మీటర్ల ఎత్తున 8 అంతస్తుల్లో రూ.1048 కోట్లతో నిర్మించనున్నట్టు మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా జీఏడీ (పరిపాలన) భవనాన్ని 17.03 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 47 అంతస్తులతో నిర్మించనున్నట్టు చెప్పారు. దీంతోపాటు మొత్తం 5 టవర్లతో కూడిన



వివిధ భవనాలు 68.88 లక్షల చదరపు అడుగులలో రూ.4,688 కోట్లతో నిర్మిస్తామని తెలిపారు. ఎల్పీఎస్ మౌలిక సదుపాయాల్లో భాగంగా 4 ప్రధాన రహదారులు, ఇతర సౌకర్యాలకు సంబంధించి 579.5 కిలోమీటర్ల మేర రోడ్ల అభివృద్ధికి రూ.9,699 కోట్లు, ట్రంకు రోడ్లకు సంబంధించి రూ.7,794 కోట్లకు, ఎస్టీపీ పనులకు సంబంధించి రూ.318 కోట్లు కలిపి రూ.24,276 కోట్లకు 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం లభించిందన్నారు.

వచ్చే సోమవారం నాటికి టెండర్లను పిలిచే కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఈ నెలాఖరులోగా వీలైనంత మేరకు టెండర్లు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, ఇంకా ఏమైనా మిగిలి ఉంటే జనవరిలో నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను వచ్చే మూడేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రపంచంలో మొదటి 5 ఉత్తమ నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామన్నారు.

గత ప్రభుత్వ నేతలు ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమం చేపట్టారని వాళ్లంతా ఒకసారి ఎస్వోఆర్ పరిశీలన చేయాలన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో అమరావతిలో విధ్వంసం ఏర్పడిందని, ప్రస్తుతం నిర్మాణ పనుల రేట్లు భారీగా పెరిగిపోయాయన్నారు. టవర్స్ 41 శాతం, హైకోర్టుకు 28 శాతం రేట్లు పెరిగాయయన్నారు. ల్యాండ్ పూలింగ్ చేపట్టిన 29 గ్రామాల్లో అన్ని రకాల చర్యలు చేపడతామని, రాజధాని రైతులకు అన్ని రకాల న్యాయం చేస్తామన్నారు.

# సాక్షి ఎడిటర్ వర్ధెల్లి మురళీ అబద్ధాల కుతంత్రం -6

- దోపిడీలో కార్పెట్ బాంబింగ్ చేసింది జగన్ ముఠానే
- ఉమ్మడి ఏపీ 294 నియోజకవర్గాల యువతకు విజన్ 2020 సైబరాబాద్‌లో ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది.
- విజన్ 2020 విద్యుదుత్పత్తి పెంచి కరెంట్ కోతలు నివారించింది - సాగునీటి విప్లవం తెచ్చింది.
- కిలో మీటర్‌కి ఒక పాఠశాల పెట్టి విద్యా విప్లవం తెచ్చింది.
- విజన్ 2029 అమరావతి, పోలవరం సృష్టించింది.
- 5 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి 5.13 లక్షల ఉద్యోగాలిచ్చింది.
- విజన్ 2047 ప్రతి కుటుంబం తలసరి ఆదాయం 30 లక్షలకు పైగా పెంచుతుంది
- జగన్ పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యలలో ఏపీది దేశంలో రెండవ స్థానం.
- టెక్నాలజీ వల్లనే తెలుగు బిడ్డలు ప్రపంచ ఉద్యోగాల పోటీలో విజేతలయ్యారు.

అన్న క్యాంటీన్లు, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ, పండుగ కానుకలులాంటి 120 చంద్రన్న సంక్షేమ పథకాల్ని రద్దు చేసింది జగనే. ఆదివారం సాక్షిలో వర్ధెల్లి మురళీ చంద్రబాబుపై అబద్ధాలతో వ్యాసం రాస్తారు. సోమవారం జగన్‌రెడ్డి ఆ అబద్ధాలను వల్లెవేస్తూ ప్రకటన చేస్తారు.

"బాబు సర్కార్ కార్పెట్ బాంబింగ్ నమూనాను ఎంచుకుందని" మురళి.. జగన్ వారసత్వాన్ని చంద్రబాబుకు అంటగట్టే కుతంత్రం చేశారు. బాంబుల వారసత్వం వైఎస్ కుటుంబానిదేగాని నారా కుటుంబానిది కాదు. "విజన్ 2020కి కొనసాగింపే స్వర్ణాంధ్ర 2047... ఈ నమునా అసమానతలను కనీవినీ ఎరుగనంత స్థాయిలో పెంచిందని" మరో అబద్ధాన్ని దొర్లించారు. విజన్ 2020 వల్ల సైబరాబాద్ సృష్టి జరిగి ఉమ్మడి రాష్ట్రంలోని 294 నియోజకవర్గాల రైతు బిడ్డలు, కూలీల బిడ్డలు 30 లక్షల మంది ఉద్యోగాలు, ఉపాధి పొందారు. ప్రతి నలుగురు ఎన్ఆర్ఐలలో ఒకరు తెలుగువారయ్యారు. విజన్ 2020తో విద్యుదుత్పత్తి పెంచి కరెంట్ కోతలు నివారించబడ్డాయి. 1947నుంచి 1996 మధ్య అంటే 49 ఏళ్ళలో విద్యుత్ ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యం కేవలం 5 వేల మెగావాట్లు. చంద్రబాబు పాలనలో 1996-2024 మధ్య అంటే తొమ్మిదేళ్ళలో మరో 5 వేల మెగావాట్ల అదనపు సామర్థ్యం పెంచారు. దీనివల్ల రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం సాధ్యమైంది. విజన్ 2020 ఉమ్మడి రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పెద్దఎత్తున నిర్మించి.. లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కల్పించింది. హైదరాబాద్ ఆదాయంతోనే నేడు తెలంగాణ ప్రభుత్వాలు తెలంగాణలోని అన్ని జిల్లాల అభివృద్ధికి నిధులు ఇవ్వగలుగుతున్నాయి. కి.మీ 1కి ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కిలో మీటర్లకు ఒక ప్రాథమికోన్నత పాఠశాల, ప్రతి 5 కిలోమీటర్లకు ఒక ఉన్నత పాఠశాల, ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీ, ప్రతి రెవెన్యూ డివిజన్‌లో ఒక ఇంజినీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని చంద్రబాబు స్థాపించడం వల్లనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకుల పేదల విద్యార్థులు నేడు సైబరాబాద్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఉద్యోగాలు పొందగలిగారు. తెలంగాణ భూముల విలువ పెరిగింది. తెలుగు రాష్ట్రాలలో పేదరికాన్ని తగ్గించింది విజన్ 2020 మాత్రమే. చంద్రబాబు డ్వాక్రా వ్యవస్థను దేశంలో ప్రథమ స్థానంలో నిలిపారు. దీనివల్ల కోటి మందికిపైగా మహిళలు పేదరికం నుంచి బయటపడ్డారు.విజన్ 2020ని ఆనాడు 420 అని హేళన చేశారు. కంప్యూటర్లు కూడు పెడతాయా అని ప్రజల్ని రెచ్చగొట్టారు. తొండలు గుడ్లు పెట్టే ప్రాంతంలో హైటెక్ సిటీనా? అంటూ వైఎస్ ముఠా దుష్ప్రచార దాడి చేసింది. చివరకు ఏమయ్యింది? విజన్ 2020 తెలుగు వారికి ఒక ప్రపంచస్థాయి సైబరాబాద్ నగరాన్నిచ్చింది.

వైఎస్ పాలనలో 14 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతు రుణ మాఫీ చేస్తే బ్యాంకులు దివాళా తీస్తాయని ప్రధానికి వైఎస్ లేఖ రాశారు. జగన్ పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఏపీ దేశంలో రెండవ స్థానం. రైతు రుణ భారంలో మొదటి స్థానం - రైతు భరోసాకు రాష్ట్ర నిధులు ఇచ్చింది కేవలం రూ.7500 మాత్రమే. రెండో వైపు చంద్రబాబు ఇచ్చిన రైతు రుణ మాఫీ, అన్నదాత సుఖీభవ పథకాల్ని రద్దు చేసి రైతులకు ద్రోహం చేశారు. చంద్రబాబు పాలనలో రైతు ఆత్మహత్యలు తగ్గించారు. ఈ సమయానికి గత జగన్ పాలనలో 8 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారు. నేడు చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటికే 18 లక్షల టన్నుల ధాన్యం కొని నగదు 48 గంటల్లోనే రైతు ఖాతాలలో వేస్తోంది. జగన్ పాలనలో నగదు చెల్లింపులకు మూడు నెలలకు పైగా పట్టేది. రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్ ముఠాకు లేదు.

"సామాన్య ప్రజలకు ఉచితంగా ఏదీ ఇవ్వకూడదు. సబ్సిడీలు ఇవ్వకూడదు' అనేది చంద్రబాబు విధానం అన్నట్లు వర్ధెల్లి మురళీ మరో అబద్ధం రాశారు. చంద్రబాబు సామాన్యుల్ని సొంత కాళ్ళపై నిలబెట్టే పథకాలు ప్రవేశపెట్టారు. ఈ పథకాల్ని జగన్ రద్దు చేశారు. పేదల్ని బిచ్చగాళ్ళు చేసే పథకాల్ని జగన్ పెట్టారు. మూడు లక్షల సబ్సిడీతో ఎస్సీ, ఎస్టీ డ్రైవర్లకు ఇన్నోవా కారు ఇచ్చి వారిని ఓనర్లు చేశాడు చంద్రన్న. దీన్ని జగన్ రద్దు చేసి డ్రైవర్‌కు రూ.10 వేలు ఇచ్చారు. మద్యం రేట్లు, డీజిల్- పెట్రోల్ రేట్లు పెంచి డ్రైవర్ నుంచి లక్ష రూపాయలు కొట్టేసి బిచ్చగాళ్లను చేశారు. అమ్మ ఒడి నాన్న బుడ్డితో సరి. పైగా విషపూరిత మద్యం పోసి 30 లక్షల మంది పేదలు అనారోగ్యం పాలై నిరుపేదలయ్యారు. కేంద్రం పంపిన 5.65 లక్షల టన్నుల రేషన్ బియ్యం పంచకుండా బొక్కేశారు. సంచార రేషన్ వాహనాలు బియ్యం మాఫియాలకు వేల కోట్లు తెచ్చి పెట్టాయి. రేషన్ వాహనదారులైన పేదలు అప్పుల పాలయ్యారు. ఇలా నవరత్నాలు నవ మోసాలయ్యాయి. డిబిటి ద్వారా పేదలకు ఇచ్చిన దానికన్నా మద్యం ధరలు, విద్యుత్ ఛార్జీలు లాంటివి పెంచి లాక్కోన్నదే రెట్టింపుగా ఉన్నది. పైగా అన్న క్యాంటీన్లు, నిరుద్యోగ భృతి, పండుగ కానుకలు, అన్నదాత సుఖీభవ, డ్రిప్ పరికరాలకు 90 శాతం సబ్సిడీ లాంటి 120 చంద్రన్న సంక్షేమ పథకాల్ని జగన్ రద్దు చేశారు. మరీ మోసం ఏమిటంటే, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్ళించి.. పేదల్ని సొంత కాళ్ళపై నిలబడకుండా చేశారు. 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూముల్ని ఫ్రీ హెూల్డ్ చేస్తే అందులో 4 లక్షలకు పైగా ఎకరాలు వైకాపా గ్రద్దలు తన్నుకుపోయే ప్రయత్నం చేసి పేదలకు ద్రోహం చేశారు. జీవో 117 ద్వారా పేదల కాలనీల్లోని పాఠశాలలు మూసేశారు. 5 లక్షలకు పైగా పేద బిడ్డల చదువుకు దూరమయ్యారు. ఒక్క డిఎస్సీ కూడ జరపలేదు. చంద్రబాబు ప్రభుత్వంలో లోకేష్ నిర్వహించబోయే డిఎస్సీలో 16,347 మంది ఉపాధ్యాయ నియామకాలు జరుగుతాయి. ఇందులో సగంమంది రిజర్వేషన్ యువత లబ్ది పొందుతారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుడయ్యాదంటే నలుగురూ పేదరికం నుంచి బయట పడతారు. జగన్ ఈ పని చేయకుండా రూ.5 వేలు జీతంతో వాలంటీర్లుగా పేదల్ని మోసం చేశారు. పేదలకు మంచి విద్య అందించే ఎయిడెడ్ విద్యా సంస్థల్ని నిర్వీర్యం చేశారు. సెంటు పట్టా పేరుతో పేదల పేరు చెప్పి రూ.7వేల కోట్ల కుంభకోణం చేశారు. ఊరికి దూరంగా సెంటు పట్టా కాలనీలు అరకొర పెట్టి మోసం చేశారు. విద్యా దీవెన, వసతి దీవెనలాంటి విద్యార్థుల పథకాలకు రూ.6 వేల కోట్లు బకాయిలు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల వ్యాపారాలకు.. పరిశ్రమల స్థాపనకు ఇచ్చే రాయితీలు నీరు గార్చారు. ప్రశ్నించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను 600 మందికి పైగా హత్యలు చేశారు. పేదలు సొంత కాళ్ళపై నిలబెట్టే పథకాల్ని రద్దు చేసిన జగన్.. పెత్తందారేగాని పేదల పక్షం కాదు. జగన్ పాలనలో పేదలు నిరుపేదలయ్యారు. జగన్ ముఠా మాత్రం వేలు, లక్షల కోట్లకు పడగలెత్తింది. దోపిడిలో కార్పెట్ బాంబింగ్ చేసింది జగన్ బంధుగణమే.

చంద్రబాబు రెసిడెన్షియల్ స్కూళ్ళు, కాలేజీలు పెద్ద ఎత్తున స్థాపించారు. ఐదు డిఎస్సీలు పెట్టి లక్షల ఉద్యోగాలిచ్చారు. భూమి కొనుగోలు పథకం పెట్టారు. పారిశ్రామిక, వ్యాపార రాయితీలు ఇచ్చారు. పున్నయ్య కమిషన్ 42 సిఫారసులు అమలు చేశారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నారు. మంచి టిడ్కో గృహాలు నిర్మించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచారు. జీఓ నెం.3 పునరుద్ధరించి గిరిజన యువతకు ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చారు. ఏజెన్సీలో కాఫీ తోటలు పెంచారు. పేదల బాంధవుడు చంద్రన్న - పేదల ద్రోహి జగన్ అనేది వాస్తవం.

పి4 విధానం ద్వారా స్వర్ణాంధ్ర విజన్ 2047తో రానున్న 22 ఏళ్ళలో తలసరి ఆదాయం 42వేల డాలర్లకు పైగా పెరుగుతుంది. పేదరికంలేని సమాజం ఏర్పడుతుంది. ప్రభుత్వ సుస్థిరతతో ఇది నూటికి నూరు పాళ్ళు సాధ్యం. 2004లో చంద్రబాబు ప్రభుత్వం కొనసాగివుంటే ఈ పాటికే ఉమ్మడి రాష్ట్రంలో 294 నియోజకవర్గాల కేంద్రాలు మిని సైబరాబాద్‌లు అయ్యేవి. 2019లో చంద్రబాబు ప్రభుత్వం కొనసాగి వున్నా, పోలవరం నదుల అనుసంధానం పూర్తై ఈ సరికే ఏపీ కరువురహిత రాష్ట్రమయ్యేది. ప్రజా రాజధాని అమరావతి పూర్తై 175 నియోజకవర్గాల యువత అమరావతిలో ఉద్యోగాలు, ఉపాధి పొంది వుండేవారు. కనుక రాష్ట్ర ప్రజలు జగన్ ముఠా దుష్ప్రచారాలకు మరోసారి మోసపోకుండా తమ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి పాటు పడాలి.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# చంద్రబాబుతో పవన్ భేటీ

**రాజకీయ, అభివృద్ధి అంశాలపై చర్చ**

సచివాలయం (చైతన్య రథం): ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోమవారం భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించారు. పవన్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో.. ఏ శాఖను కేటాయించాలన్న దానిపై చర్చించినట్లు తెలుస్తోంది. నాగబాబు ప్రమాణస్వీకార తేదీపైనా నిర్ణయం తీసుకునే అవకాశముంది. నామినేటెడ్ పదవుల తుదిజాబితా, ఇతర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం. ప్రమాణస్వీకారం తర్వాత నాగబాబును ఎమ్మెల్సీగా ఎన్నుకొనే అవకాశముంది. ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాబోయే సహకార ఎన్నికల్లోనూ ఇదే తరహా సమన్వయం కొనసాగించాలని ఇరువురు నేతలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# సీఎంఆర్ఎఫ్‌కి రూ.4,01,116 విరాళం

**- చెక్కు అందజేసిన టాక్స్ ప్రాక్టీషనర్స్, కన్సల్టెంట్స్ అసోసియేషన్**

అమరావతి (చైతన్యరథం): ఏపీ టాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కి రూ.4,01,116 విరాళం అందచేశారు. ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను సోమవారం అసోసియేషన్ నిర్వాహకులు డీ శ్రీనివాసరావు, తదితరులు కలిసి ఈ మేరకు చెక్కు అందచేశారు.






## మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్సీ గోపీమూర్తి

అమరావతి (చైతన్యరథం): ఇటీవల ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన గోపీ మూర్తి, పీడీఎఫ్ నేత కేఎస్ లక్ష్మణరావు, తదితరులు సోమవరం రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గోపీ మూర్తికి మంత్రి లోకేష్ అభినందనలు తెలియజేశారు. పాఠశాల విద్యా వ్యవస్థలో తెస్తున్న సంస్కరణల గురించి ఈ సందర్భంగా మంత్రి లోకేష్ వివరించారు.



# ఒకే జిల్లా.. ఒక ఉత్పత్తిని విస్తరించాలి

- పరిశ్రమల స్థాపనకు పెద్దఎత్తున ప్రణాళికలు
- జాబ్ ఫస్ట్ విధానంతో కొత్త పాలసీలు
- ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖల మంత్రి కె.శ్రీనివాస్
- చంద్రబాబు అంటేనే బ్రాండ్: మంత్రి సవిత




పెనుగొండ(చైతన్యరథం): 'ఒకే జిల్లా-ఒక ఉత్పత్తి' కార్యక్రమం కింద ఉత్పత్తుల శ్రేణిని విస్తరించాలని, రాష్ట్రంలో సమృద్ధిగా ఉన్న వ్యవసాయ అనుబంధ ముడిసరుకు వనరులను ఉపయోగించుకోవాలని ఎంఎస్ఎంఈ, సెర్ప్ శాఖల మంత్రి కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం పెనుగొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మంది రంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంఎస్ఎంఈ, సెర్ప్ అంశాలపై సంబంధిత అధికారులు, పారిశ్రామికవేత్తలతో సమీక్షించి వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్‌రెడ్డి, ఏపీ ఐసీసీ పుట్టపర్తి జోన్ జిల్లా అధికారి సోనీ సహాని, అనంతపురం జిల్లా జీఎం శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి కల్పనలో రాష్ట్రంలోని సూక్ష్మ, మధ్య చిన్న తరహా పరిశ్రమలు మంచి ఫలితాలు సాధిస్తు న్నాయని తెలిపారు. పెట్టుబడి ట్రాకర్, సింగిల్ డెస్క్, పీఎంఈజీపీ, ఏపీ ఎగుమతుల పోర్టల్‌తో సహా పరిశ్రమల కోసం వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పరిశ్రమల స్థాపనకు పెద్దఎత్తున ప్రణాళిక అమలు చేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు.

### టెక్నాలజీ వినియోగంతో సంపద సృష్టి

టెక్నాలజీని ఉపయోగించుకుని పనిచేయగలిగితే మన ఉత్పాదకత పెరుగుతుందని, సంపద సృష్టి జరుగుతుందని తెలిపారు. వీటిని సాకారం చేసేందుకు విజన్ డాక్యుమెంట్ తో పాటు 20 కొత్త పాలసీలు తీసుకొచ్చామని వివరించారు. జాబ్ ఫస్ట్ విధానంతో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, సెమీ కండక్టర్ పాలసీ, ప్రైవేటు పార్కు పాలసీ, క్లీన్ ఎనర్జీ పాలసీ, డ్రోన్ పాలసీ, డేటా సెంటర్ పాలసీ, స్పోర్ట్స్ పాలసీ, టూరిజం పాలసీలను తీసుకొచ్చా మని వివరించారు. అన్ని నియోజకవర్గాల్లో అధికార వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీక రణ జరగాలనే ఉద్దేశంతో 175 నియోజకవర్గాల్లో 175 పారిశ్రామిక పార్కులు పెడుతు న్నామని తెలిపారు. వీటి వల్ల 5 లక్షల మందికి ఉపాధి వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రం ఎనర్జీ హబ్‌గా తయారవుతుందని, ఇందులో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు రావాలని, 7 లక్షల 50 వేల మందికి ఉపాధి కల్పిం చాలని లక్ష్యంగా ప్రభుత్వం ముందు చూపుతో ఉందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అపా రమైన చేనేత కార్మికులు ఉన్నారని, వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, పరిశ్రమల స్థాపనకు ముందు వచ్చే వారికి ప్రభుత్వం ప్రోత్సా హకాలు, వివిధ రకాల బ్యాంకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, విరివిగా రుణాలు అందజేయడానికి కృషి చేయడానికి ఎస్ఎల్‌బీసీలో పలు అంశాలను రాష్ట్ర స్థాయిలో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, స్వయం సహాయ క మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి విస్తృతంగా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లో పరిశ్రమల స్థాపనకు మహిళలు ముందు కు వస్తే వారిని ప్రోత్సహించి అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

### చంద్రబాబు అంటేనే బ్రాండ్

బీసీ సంక్షేమ మంత్రి సవిత మాట్లాడుతూ జగన్ పాలన అంతా అప్పులమ యం..చంద్రబాబు అంటేనే బ్రాండ్ అన్నారు. ఐదేళ్లలో వైసీపీ చేయని అభివృద్ధిని కేవలం 5 నెలల కాలంలోనే చంద్రబాబు చేసి చూపించారని పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్రానికి తరలివస్తున్న వేల కోట్ల పెట్టుబడులే నిదర్శమని తెలిపారు. 2019లో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు ఆలోచనతో కియా పరిశ్రమ తీసుకొచ్చి ప్రపంచ పటంలో పెనుగొండ ప్రాంతాన్ని చూపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం విజన్ 2047 ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా మరికొన్ని పరిశ్రమలు రప్పించడానికి కృత నిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపా ర వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఆర్డీవో ఆనంద్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, ఎల్‌డీఎం రమణ కుమార్, డిక్కీ ప్రతినిధి వెంకటరమణ, వివిధ బ్యాంక్ అధికారులు, ఉమ్మడి జిల్లాల చాంబర్ ఆఫ్ కామర్స్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఆయా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అంటేనే పెద్ద బ్రాండ్





- జగన్ ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి కేవలం 5 నెలల్లో చేశాం
- దమ్ముంటే చర్చకు రండి
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్ నాశనం చేశారు
- మంత్రులు సవిత, కొండపల్లి శ్రీనివాస్ ధ్వజం

పెనుకొండ (చైతన్యరథం): జగన్ పాలన అంతా అప్పులమయమేనని, ఐదేళ్లలో వైసీపీ చేయని అభివృద్ధి కూటమి ప్రభుత్వం కేవలం 5 నెలల కాలంలోనే చేసి చూపించిందని రాష్ట్ర మంత్రులు ఎస్ సవిత, కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు అంటేనే పెద్ద బ్రాండ్ అని, ఇందుకు రాష్ట్రానికి తరలొస్తున్న వేల కోట్ల రూపాయల పెట్టుబడులే నిదర్శమన్నారు. గత ఐదు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని జగన్‌కు



మంత్రి సవిత సవాల్ విసిరారు. గడిచిన 5 ఏళ్లలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని, ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెనుకొండలో ఎంఎస్ఎంఈల ఏర్పాటుపై సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత, సంక్షేమ సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన... రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రులు మాట్లాడారు. ముందుగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. ముఖ్యంగా యువతకు 20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో స్వయం ఉపాధి రుణాలు అందజేసి ఎంఎస్ఎంఈలు, యూనిట్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపార వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. జగన్ ఐదేళ్ల పాలన అంతా అప్పులమయమేనని మంత్రి సవిత మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల కాలంలో చేయలేని అభివృద్ధిని సీఎం చంద్రబాబునాయుడు కేవలం 5 నెలల కాలంలోనే చేసి చూపించారన్నారు. సంక్షేమానికి కూడా ప్రాధాన్యమిస్తూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. అవ్వతాతలకు పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచామన్నారు. ఉచిత ఇసుకతో పాటు, మహిళలకు మూడుగ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్లు తిరిగి ఏర్పాటు చేశామని, జగన్ తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేశామని తెలిపారు.

## పారిశ్రామిక హబ్‌గా సీమ

రాయలసీమను పరిశ్రమల హబ్‌గా రూపు దిద్దుతున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు అంటేనే ఓ బ్రాండ్ అని... ఆయన పరిపాలన దక్షత చూసి ఎందరో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో పెనుకొండలో ఏర్పాటు చేసిన కియా పరిశ్రమ నేడు వేలాది మందికి ఉపాధి కల్పిస్తోందన్నారు. త్వరలో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసి యువతకు మరింత ఉపాధి కల్పించనున్నామని తెలిపారు. ఎంతో రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వచ్చారని మంత్రి సవిత కొనియాడారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన జగన్

గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నాశనమైపోయిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తంచేశారు.సీఎం చంద్రబాబు దానిని తిరిగి గాడిలో పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పి, యువతకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఆయాప్రాంతాల్లో అవసరాలకనుగుణంగా ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.డ్వాక్రాసంఘాల ద్వారా వ్యాపారాలనిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈప్రాంత యువతకు,మహిళలకు మేలు చేయాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు ఉన్నారన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వనున్నట్లు మంత్రి శ్రీనివాస్ తెలిపారు.అనంతరం మంత్రులు సవిత,శ్రీనివాస్‌లను కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమరావతి రాజధాని నిర్మాణానికి 92ఏళ్ల వృద్ధురాలు విరాళం అందించారు. తుళ్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన బండ్ల వెంకటరత్నం సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబును కలిసి రూ. లక్ష చెక్కును అందించారు. రాజధాని నిర్మాణం కోసం సీఎం పడుతున్న శ్రమకు తోడ్పాటునందించాలని తాను భావించి విరాళాన్ని అందించినట్లు వెంకటరత్నం తెలిపారు. రాజధాని కోసం చొరవ చూపి చురుకుగా ముందుకొచ్చినందుకు ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు.

## మితిమీరిన భద్రత వద్దు ప్రజలకు దగ్గరగా ఉంటా: సీఎం



అమరావతి (చైతన్య రథం): పోలవరం పర్యటనలో అతి భద్రతా ఏర్పాట్లపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. మితిమీరిన భద్రత అవసరం లేదని, ఏలూరు ఎస్పీ, కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజలకు, కార్యకర్తలకు, మీడియాకు దగ్గరగా ఉంటానని సీఎం ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తన పర్యటనల్లో ట్రాఫిక్ ఆంక్షల పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. తన పర్యటన దృష్ట్యా పాపికొండల బోట్ల నిలిపివేత సరికాదన్నారు.

# విజన్ గురించి ప్రిజనరీకి ఎలా తెలుస్తుంది?

- విజన్ -2020ని ఎగతాళి చేసినోళ్లే నేడు ఫలితాలు అనుభవిస్తున్నారు
- ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయని దుర్మార్గుడు జగన్‌రెడ్డి
- సీఎం చంద్రబాబు గురించి, విజన్ గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌కి లేదు
- మంత్రి కొల్లు రవీంద్ర మండిపాటు

అమరావతి (చైతన్యరథం): సీఎం చంద్రబాబు గురించి, ఆయన విజన్ గురించి మాట్లాడే కనీస అర్హత లేని వ్యక్తి జగన్‌రెడ్డి అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. చంద్రబాబు విజన్ ఏంటో సైబరాబాద్ నగరాన్ని చూసి జగన్‌రెడ్డి తెలుసుకోవాలని హితవు పలికారు. రాళ్లు రప్పల మధ్య నగరం ఏమిటని నాడు మాట్లాడిన వారే ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టేలా చేసిన ఘనత చంద్రబాబుదని కొనియాడారు. శంషాబాద్ విమానాశ్రయం, హైదరాబాద్‌లోని ఫ్లై ఓవర్లు చంద్రబాబు విజన్‌లో భాగమే. మానవ వనరుల అభివృద్ధి గురించి మాట్లాడే జగన్‌రెడ్డి.. గత ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలిచ్చారో సమాధానం చెప్పగలరా? ఎన్ని డీఎస్సీలు భర్తీ చేశారు? ఎక్కడైనా రూపాయి ఆస్తి కల్పించారా? ఐదేళ్ల పాలనంతా దోచుకోవడం, దాచుకోవడం తప్ప చేసిందేమైనా ఉందా? ఐదేళ్ల పాటు పోలవరం ప్రాజెక్టు ఎందుకు పూర్తవలేదో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. నదుల అనుసంధానాన్ని ఎందుకు నీరుగార్చారో మాట్లాడాలి. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేని నీచ చరిత్ర జగన్ రెడ్డిది. చంద్రబాబు విజన్‌లో భాగంగా రూపొందించిన హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్‌ను.. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా మార్చేసి జేబులు నింపుకున్న ఘనత జగన్‌రెడ్డిదే. 12 సీబీఐ కేసులు, 9 ఈడీ కేసులతో లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రత్యేక పాఠ్యాంశంలో చోటు దక్కించుకున్న జగన్ రెడ్డికి చంద్రబాబు విజన్ అర్థం కావడం కష్టమేనని మంత్రి రవీంద్ర ఎద్దేవా చేశారు.

## ఐదేళ్ల పాలనలో జగన్ ఉద్ధరించిందేమిటి?

ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలి. ఆదాయం పెరగాలి. సొంత కాళ్లపై నిలబడాలన్న లక్ష్యంతో



నాడు ఉమ్మడి రాష్ట్రంలో ఇంటికో ఐటీ ఉద్యోగి నినాదంతో విజన్ - 2020ని చంద్రబాబు రూపొందించారు. అందుకు హైదరాబాద్‌లో బహుముఖాలుగా విస్తరించిన ఐటీ పరిశ్రమ తార్కాణం. ఇప్పుడు విభజిత ఆంధ్రాలో విజన్-2047తో ఇంటికో పారిశ్రామిక వేతను తయారు చేయాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యం. అదే జరిగితే తన మాటలు ప్రజలు వినరు, నమ్మరనే భయంతోనే జగన్ రెడ్డి దిక్కుమాలిన కుట్రలకు తెరలేపుతున్నాడు. ప్రజలకు ఏం మేలు చేశారని ప్రశ్నిస్తున్న జగన్ రెడ్డిని అడుగుతున్నా.. నీ ఐదేళ్ల పాలనలో ఏం ఉద్ధరించావ్? రూ.10లక్షల కోట్ల అప్పులు చేయడం, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టడం, ప్రభుత్వ ఆస్తుల్ని బెదిరించి అనుయాయులకు దోచిపెట్టడం తప్ప ఏం ఉద్ధరించావు? కాకినాడ పోర్టు అరబిందోకి కట్టబెట్టిందెవరు? అమరావతి రాజధానిని ఐదేళ్ల పాటు పడకేయించింది ఎవరు? పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45 మీటర్ల నుండి 41 మీటర్లకు కుదించి.. బ్యారేజీగా మార్చేందుకు కుట్రలు చేసిన ఘనత జగన్ రెడ్డిది కాదా? నీ దుర్మార్గాలను చూసి ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు. అయినా బుద్ధి మార్చుకోకుంటే వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కూడా కష్టమేనని గుర్తుంచుకో. నీ స్కాములన్నీ బయట పడేసరికి చంద్రబాబుపై తప్పుడు ప్రచారానికి దిగటం సిగ్గుచేటు. నీవు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా, ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు నిన్ను నమ్మరు. రాష్ట్రానికి నీవు చేసిన ద్రోహాన్ని గుర్తించిన ఏ ఒక్కరూ క్షమించబోరని సోమవారం ఒక ప్రకటనలో మంత్రి కొల్లు స్పష్టం చేశారు.

చైతన్యరథం

# విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం ఏపీ సీడ్స్, మార్క్ఫెడ్ అధికారులతో సమీక్ష

మంగళగిరి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతిఏటా జిల్లాస్థాయిలో కలెక్టర్, అధికారులు, జిల్లా మం త్రులు, ఎమ్మెల్యేలు ఆయా జిల్లాల్లో పండే పంటలకు అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులకు నివేదిక అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ఉదయం ఏపీ సీడ్స్, మార్క్ఫెడ్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నా యుడు సమీక్షించారు. ఏపి సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు రాయితీపై అం దించే అవకాశాలు మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో మెగా సీడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రదేశాల్లో 750



ఎకరాల్లో అందుబాటులో ఉన్న విత్తన ఉత్పత్తి క్షేత్రాలను నూరు శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, తృణధాన్యాలు సాగు, వినియోగం పెంచే విధంగా విత్తన దశ నుంచే రాయితీ అందించేందుకు, సాగు ప్రోత్స హించేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 35 శాతం రాయితీపై గోదాములు అద్దెకు ఇచ్చి గిట్టు బాటు ధర వచ్చిన తర్వాత విక్రయించే వెసులు బాటు కల్పించాలని ఆదేశించారు. వేర్ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గోదాములు నూరు శాతం ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదాముల మరమ్మతులు, అవసరమైన సిబ్బంది నియామకానికి తక్షణ చర్యలు చేపట్టి కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయితీపై రైతులకు పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు అందించి భూ సారం పెంపు, నాణ్యమైన దిగుబడి వృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అవగాహన కల్పించి నూరు శాతం సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామస్థాయి లో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థ లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎరువులు అవసరం మేరకు సరఫరాచేసి రైతులకు ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని మార్క్ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఎరువులు నల్లబజారులో అధిక ధరలకు విక్రయించే పరిస్థితి ఉండకూడదని, సహకారసంఘాల్లో ఎరువులు అవసరంమేరకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయశాఖ కమిషనర్ ఢిల్లీరావు, మార్క్ఫెడ్ ఎండీ మంజీర్ జిలానీ సమూన్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ సురేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

- అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరణ

అమరావతి(చైతన్యరథం): చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి హై కోర్టులో చుక్కెదురయింది. పోక్సో కేసులో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు హై కోర్టు నిరాకరించింది. పోక్సో చట్టం కింద తనపై పోలీసులు నమోదుచేసిన కేసుకొట్టివేయాలని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. పిటిషనర్‌కు అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. క్వాష్ పిటిషన్‌లో అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.

కాగా.. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై పోక్సో కేసుతోపాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమో దైంది. మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందంటూ అవాస్తవ ఆరోపణలతో ఆయన దుష్ప్రచారం చేశారని బాధితురాలి తండ్రి ఫిర్యాదు చేశారు. దీనిపై చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఎర్రావారిపాలెం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. పదో తరగతి చదువుతున్న దళిత మైనర్ బాలిక స్కూలు నుంచి ఇంటికి వచ్చే దారిలో గాయాలతో పడి ఉండటం సంచలనంగా మారింది. ఆ బాలికపై అత్యాచారం జరిగిందంటూ చెవిరెడ్డితో పాటు, వైసీపీకి చెందిన మాజీ మంత్రి రోజా, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి,తదితరులు మీడియా ముందు హడావుడి చేశారు.

## సాగునీటి సంఘాల ఎన్నికల్లో

# టీడీపీ విజయ దుందుభి

- కొట్టుకు పోయిన వైసీపీ
- ఓటమి భయంతో ఎన్నికల బహిష్కరణ డ్రామా
- పులివెందులలోనూ పరాభవం
- 1978 తర్వాత తొలిసారి టీడీపీ విజయం, అదీ ఏకగ్రీవం
- కడపలో ఫలించని వైసీపీ నేతల కుట్రలు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్ర బాబు మానసపుత్రిక సాగునీటి సంఘాల వ్యవస్థ. దాని విలువ తెలిసిన ఆయన అన్నదాతలకు ఎన్నో ఫలితాలు సాధించి పెట్టారు. గత వైసీపీ హయాంలో కూనారిల్లిన ఆ వ్యవస్థ చంద్రబాబు జమానాలో మళ్లీ ఊపిరి పోసు కుంది. ఇటీవల అధికారంలోకి వచ్చిన టీడీపీ సాగు నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించి అమల్లోకి తెచ్చింది. చేపట్టిన ఎన్నికల తాజా ఫలితాల్లో 95 శాతం సాగునీటి సంఘాల్లో కూటమి నేతల అధ్యక్ష, ఉపాధ్యక్షుల స్థానాలు ఏకగ్రీవ మయ్యా యి. ఈ వ్యవస్థను ధ్వంసం చేసిన వైసీపీకి జగన్‌రెడ్డి అడ్డాగా విర్రవీగే పులివెందులలోనే పరాభవం జరిగింది.

సాగునీటి సంఘాలు లేక పాడైపోయిన ప్రాజెక్ట్ గేట్లు,మరుగున పడ్డ డ్రయిన్ల పనులు, పూడికతీత పను లను గత ప్రభుత్వం పట్టించుకోలేదు.కాలువల మరమ్మ తుల నిధులు పనులు చేపట్టకుండానే దోచేసుకుంది. సాగునీటి సంఘాల ప్రతినిధులతో నీటి ప్రాజెక్టులకు మరమ్మతులు, కాలువల అభివృద్ధి, పూడికతీత పనుల వేగవంతంగా జరుగుతాయి. కాలువలకు సాగు నీరు ఎప్పుడు కావాలి.. ఎంత కావాలి అనేది రైతులకు పూర్తి అవగాహన ఉంటుంది. నీటి సంఘాల్లో వీరిని భాగ స్వామ్యుల్ని చేస్తే... కర్షకుడికి సరైన న్యాయం జరుగు తుందనే ఆలోచనతో 2015లో సాగు నీటి సంఘాల ఎన్నికలపై టీడీపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఫలి తాలు సాధించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ సాగునీటి సంఘాలను పట్టించుకోలేదు. 2020 లో సాగునీటి సంఘాల వ్యవస్థను రద్దుచేసింది. తొమ్మి దేళ్ల తర్వాత తాజాగా నిర్వహించిన ఎన్నికల్లో 95శాతం సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ కమిటీలు డ్రెయినేజీ వ్యవస్థ, పూడికతీత, మట్టి తొలగింపు, పంట కాల్వల ఆధునీకరణ పనులు చేపడతాయి.

రాష్ట్ర అభివృద్ధిలో రైతులు కీలకం... అలాంటి రైతులకు ప్రధాన అవసరం సాగునీరు. సాగునీరు సక్రమంగా అందాలంటే ప్రాజెక్టుల పరిరక్షణ సక్రమ నిర్వహణ ఉండాలి. ఈ సంఘాల ప్రతినిధులు రైతులే కావడంతో పంట కాలువల మరమ్మతులు చూసుకుంటారు. డ్రయిన్లలో గుర్రపుడెక్క ఇతర పూడిక తీత పనులు నిత్యం పర్యవేక్షిస్తారు. అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు తగినట్లు వాడుతూ పొదుపుచేస్తారు. ఇవన్నీ రైతుల ద్వారా ఎన్నిక కాబడిన నీటి సంఘాలు చూసుకుంటాయి. రైతులకు ఆయకట్టు పరిధిలో సాగునీటి ఇబ్బందులు తొలగించి చివరి భూములకు నీరందించేలా పర్యవేక్షణ చేసేందుకు నీటి సంఘాల పాత్ర కీలకమవుతుంది. పంట కాలువలు, మురుగు కాలువల మరమ్మతులు, రైతుల సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో 1999లో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. విభజిత రాష్ట్రంలో 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం నీటి ప్రాజెక్టులు, సాగునీటి అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించింది. అందుకు అనుగుణంగానే 2015లో సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించింది. రైతుల ఇబ్బందులు తొలగించేందుకు సాగు నీరు వినియోగం, కాలువల మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించేందుకు నిధులు కేటాయించింది. 2016లో నీరు చెట్టు పథకం పేరుతో మైనర్ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చెరువుల తవ్వకాలు, పూడికతీత పనులు నిర్వహించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అన్ని రద్దు చేసింది. పనులు పూర్తయిన వాటికీ బిల్లులు పెండింగ్‌లో పెట్టింది.

### ప్రాజెక్టుల నిర్వహణ గాలికి

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధిపై కనీస అవగాహన లేని నియంత జగన్ సాగునీటి సంఘాలను రద్దు చేశాడు.దీంతో వీటి పర్యవేక్షణ చూసేవారు కరవయ్యారు. పట్టించుకునే నాథుడు లేక సాగుకు నీరు అందకుండా పోయింది. ప్రాజెక్టులు చెడిపోయినా పట్టించుకోలేదు. కాలువలు పూడిపోయాయి. పెద్ద పెద్ద ప్రాజెక్టులకు రివర్స్ టెండ రింగ్ పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనులు నిలుపుదల చేశాడు. టీడీపీ ప్రభుత్వంపై అవినీతి ఆరో పణలు చేస్తూ సమయం నెట్టుకొచ్చాడు. భారీ వర్షాలకు వరదలు వచ్చి ప్రాజెక్టులు, గేట్లు, డయాఫ్రం వాల్ కొట్టుకుపోతే... మొద్దునిద్రలో నుంచి మేల్కొని అప్పటి ప్రభుత్వం వల్లే ఈ తప్పిదాలు అంటూ తాడేపల్లి ప్యాలెస్ నుంచి ప్రకటనలు విడుదల చేసాడు. వరదలకు ప్రాజెక్టులు కొట్టుకుపోయి ఊళ్ళకుఊళ్ళే ఖాళీ అయ్యాయి.. అనేక మంది అమాయక ప్రజలు రాత్రి రాత్రి నిద్రలోనే ప్రాణాలు విడిచారు. ఇదంతా జగన్ సర్కార్‌కు కనీస పరిజ్ఞానం లేకుండా నీటి ప్రాజెక్టులను గాలికివదిలేయడం వల్లే జరిగింది. వరదలప్పుడు ముందస్తు సమాచారం ఉండదు. ప్రాజెక్టుల్లో ఎంత నీటిని నిల్వ చేసుకోవాలి, ఎంత నీటిని సాగుకు వినియోగించుకోవాలనే ధ్యాస లేదు. తప్పుడు ప్రకటనలు, నియంత ఆలోచనలతో సాగునీటి పర్యవేక్షణ గాలికొదిలేశాడు. డ్రయిన్లు, పంట కాలువలు పూడిపోయి పంటలకు సాగునీరు కరువయ్యింది. దీనితో రైతులు పడిన కష్టాలు అంతా ఇంతా కాదు. తప్పులు తెలుసుకున్న ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పి... కూటమికి పట్టం కట్టారు.

### 1978 తర్వాత పులివెందులలో టీడీపీ విజయం

అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి పెట్టారు. పోలవరంలో పర్యటించి పనుల స్థితిగతులకు పర్యవేక్షించారు. ఇతర ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. వెంటనే సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించి ప్రాజెక్టులు, కాలువల పర్యవేక్షణకు పూనుకున్నారు. ఈ నెల 14న నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో విజయకేతనం ఎగరేసింది. గత ప్రభుత్వ హయాంలో చేసిందేమీ లేక ఓడిపోతామని తెలిసిపోయింది. దీనితో వైసీపీ నేతలు ఎన్నికల బరికి దూరంగా పారిపోయారు. వైసీపీ అధినేత సొంత జిల్లా కడపలో ఎంపీ అవినాష్ రెడ్డి డ్రామాలు ఆడినా ఫలించలేదు. 1978 తర్వాత పులివెందుల సాగునీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ ఏకగ్రీవంగా విజయం సాధించింది. టీడీపీ హయాంలో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నీటి పారుదల శాఖకు రూ.32 వేల కోట్లు కేటాయించినా, గత ప్రభుత్వ బకాయిలు పోగా రూ.22 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. అందులో కూడా ప్రాజెక్టులు, కాలువల పనులకు ఖర్చు చేసిన దానికన్నా కాంట్రాక్టుల పేరుతో వైసీపీ నేతలకు దోచిపెట్టిందే ఎక్కువగా కనిపిస్తోంది. 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీలను సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎన్నుకుంటారు. 20న ప్రాజెక్ట్ కమిటీలకు ఎన్నికలు జరుగుతాయి.

### 95 శాతం సంఘాలు కూటమి ఖాతాల్లోకే

రాష్ట్రంలో ఉన్న 6, 149 సంఘాలకు నిర్వహించిన ఎన్నికల్లో 5,946 సంఘాల్లో కూటమి మద్దతు దారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైసీపీ పోటీ చేసినా ఓటమి చవిచూడక తప్పదని భావించి... బహిష్కరణ పేరుతో డ్రామాలు ఆడి

# ఫొటోలను మార్ఫింగ్ చేసి లైంగిక వేధింపులు

- పోలీసులు నిందితుడికి అండగా ఉన్నారు
- కంచికచర్ల చెందిన బాధిత మహిళ ఆవేదన
- న్యాయం చేయాలని ప్రజావినతుల్లో ఫిర్యాదు



మంగళగిరి(చైతన్యరథం): కంభం గ్రామానికి చెందిన వెంకట రాంభూపాల్‌రెడ్డి అనే వ్యక్తి తన ఫోన్‌ను హ్యాక్ చేసి తన, తన కుటుంబ ఫొటోలను మార్ఫింగ్ చేస్తూ లైంగికంగా బెదిరిస్తున్నాడని కంచికచర్ల చెందిన బాధిత మహిళ టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది. తన వద్ద నుంచి రూ.7 లక్షలు తీసుకోవడమే కాకుండా రోడ్డుపై వెళుతుండగా తనపై లైంగిక దాడి చేశాడని తెలిపింది. దీనిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా నిందితుడిపై చర్యలు తీసుకోకపోగా మహిళలను వేధిస్తున్న వ్యక్తికి పోలీసులు అండగా ఉన్నారని గోడు వెళ్లబోసుకుంది. వెంటనే రాంభూపాల్‌రెడ్డిని అరెస్టు చేయాలని కోరింది. మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కె.ఎస్.జవహర్, లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అర్జీని స్వీకరించి న్యాయం జగిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

– తాను టీడీపీలో యాక్టివ్‌గా ఉన్నానన్న కారణంతో తనపై గత ప్రభుత్వంలో బొల్లా బ్రహ్మనాయుడు అనుచరులు పగబట్టి తమ ఇంటిపైకి దాడికి వచ్చి కర్రలు,రాడ్లతో ఇంట్లో సామగ్రిని ధ్వంసం చేసి తమను కొట్టి చంపేస్తామని బెదిరించారని పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన షేక్ జానిబాషా ఫిర్యాదు చేశాడు. తమపై దాడి చేసిన పి.ఎస్.ఖాన్‌తో పాటు మిగిలిన వారందరిపై కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని కోరారు.

– తన సోదరుడి భార్యను వైసీపీ నేతలు టీజ్ చేయడంతో ప్రశ్నించిన తన తమ్ముడు లింగాల లక్ష్మీనారాయణపై దాడి చేసి కాళ్లు విరగ్గొట్టారు.. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా నాడు పట్టించుకోలేదని పల్నాడు జిల్లా కారంపూడి మండలానికి చెందిన లింగాల వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశాడు. తాము టీడీపీ అనుకూలంగా ఉండటంతోనే కేసును నీరుగా ర్చారని.. తన తమ్ముడిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

– గత ప్రభుత్వంలో వైసీపీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో పలువురి దళితులను తమపైకి ఉసిగొలిపి టీడీపీకి ఓట్లు పడకుండా పోలింగ్ బూత్‌లో ఘర్షణకు దిగి తమపైనే అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించారని అన్నమ య్య జిల్లా చిట్వేలి మండలానికి చెందిన కాకర్ల సుబ్బరాయుడు ఫిర్యాదు చేశాడు. విచారించి తమపై అక్రమ కేసును రద్దు చేసేలా చూడాలని విన్నవించాడు.

– ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం సీతారామపురం గ్రామంలో 2018 –2019న వీధిలైట్ల ఏర్పాటు, పీడబ్ల్యూడీ పనులు, పారిశుధ్య పనులు, ఇంకా వివిధ పనులకు తనకు రావాల్సిన రూ.6.80 లక్షలు నేటికీ రాలేదని.. తనకు రావాల్సిన దబ్బులు ఇప్పించాలని మాజీ సర్పంచ్ బాణావత్తు రాములు విజ్ఞప్తి చేశాడు.

– తాము గతంలో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూమిలో గ్రామస్తులు కొందరు తమకు దారి ఉందని పంట ను ధ్వంసం చేస్తున్నారని ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన పిచ్చయ్య ఫిర్యాదు చేశాడు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే పట్టించుకోవడం లేదని తెలిపారు. ఆ భూమిలో ఎటువంటి బాట లేదని రెవెన్యూ అధికారులు తేల్చి చెప్పినా పంటను ధ్వంసం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు.

– దక్కిలి గ్రామానికి చెందిన సాయిప్రసాద్, అతని స్నేహితుడు తన వద్ద రూ.25 లక్షలు తీసుకుని మోసం చేశారని.. తనకు రావాల్సిన దబ్బులు ఇప్పించి ఆదుకోవాలని నెల్లూరు జిల్లా సైదాపురం మండలం వేములచేడు గ్రామానికి చెందిన దాసరి గాయత్రి ఫిర్యాదు చేసింది.

– గత ప్రభుత్వంలో తమ పేరిట మంజూరైన హౌసింగ్ రుణం డబ్బులను మరొకరికి ఇచ్చి తమను అధికారులు మోసం చేశారని కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం రాంపురం గ్రామానికి చెందిన ముల్లా ఖాతూన్ బీ ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రశ్నిస్తే దౌర్జన్యానికి వస్తున్నారని తెలిపారు. మోసగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.







100 పడకల స్థాయికి

## పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి

- వైద్య, ఆరోగ్య శాఖ ఉత్తర్వులు
- నెరవేరిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ

అమరావతి (చైతన్యరథం): కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ ప్రజల కల నెరవేరింది. పిఠాపురం ప్రజలకు ఎన్నికల సమయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు 30పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్న పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిని 100పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం సోమవారం జీవో ఎంఎస్ 156 నంబరుతో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిఠాపురం ఆస్పత్రి సామర్థ్యం పెరగడంతో పాటు ప్రత్యేక సౌకర్యాలు, అదనపు సిబ్బంది రానున్నారు. ఆసుపత్రిలో సౌకర్యాల కల్పన, వసతుల పెంపు కోసం రూ.38.32 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తుంది. పెంచిన పడకలకు అవసరమైన ప్రత్యేక భవనాలు, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, కావలసిన ప్రత్యేకమైన సౌకర్యాల కల్పనకు ఈ నిధులను వెచ్చిస్తారు. పెరిగిన ఆసుపత్రి సామర్థ్యానికి అనుగుణంగా 66మంది అదనపు వైద్య సిబ్బందిని నియమించనున్నారు. ఇందులో వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది ఉంటారు. అదనపు విభాగాలు రానున్నాయి.

పిఠాపురం ఆసుపత్రికి జనరల్ సర్జన్, చెవి – ముక్కు – గొంతు నిపుణులు, కంటి వైద్యం, ఆర్థోపెడిక్స్, పెథాలజీ, డెంటల్, రేడియాలజీ వంటి కీలక విభాగాలు రానున్నాయి. నర్సింగ్, వైద్య సిబ్బంది పెర గనున్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ ఆరు నెలల్లోనే కార్యరూపం దాల్చటంతో ప్రజలకు మెరుగైన వైద్యవసతులు కల్పన సాధ్యమవుతోంది. పిఠాపురం పట్టణంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాలతోపాటు సమీపంలో పలు నియోజకవర్గాల ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం..

# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆదేశం
- శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీలో పనుల పరిశీలన
- స్టేడియం నిర్మాణ పురోగతిపై సమీక్ష




తిరుపతి(చైతన్యరథం): తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో చేపడుతున్న ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం పనులను వేగవంతం చేయాలని, సకాలంలో పూర్తిచేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్(శాప్) అనిమిని రవినాయుడు ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ, శాప్ నిధులతో చేపడుతున్న ఇండోర్ స్టేడియం పనులను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.ఉమా, రిజిస్ట్రార్ ఎన్.రజనీ, పీఈడీ ఎస్.సరోజినీ, డీస్డీఓ సయ్యద్ సాహెబ్‌లతో కలిసి సోమవారం రవినాయుడు పరిశీలించారు. స్టేడియం నిర్మాణ పనులు నత్తనడకన సాగటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. స్టేడియం నిర్మాణానికి పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు ముందుకుసాగకపోవడంతో కాంట్రాక్టర్ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వీసీ ఛాంబర్‌లో స్టేడియం పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ స్టేడియం నిర్మాణానికి సంబంధించి పూర్తిస్థాయిలో నిధులు మంజూరైనా పనులు పూర్తికాకపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్యధోరణికి అద్దం పడుతోందన్నారు. నిర్మాణాన్ని ఎప్పటిలోపు పూర్తిచేస్తారనే దానిపై స్పష్టత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే స్టేడియంలో వీక్షకులకు కనీస సౌకర్యాలు లేవని, వీక్షకులకు గ్యాలరీని ఏర్పాటు చేయాలని సూచించారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఉడెన్ కోర్టును త్వరితగతిన పూర్తిచేయాలని, అలాగే ఖోఖో కోర్టుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. తద్వారా భవిష్యత్తులో వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడలను కూడా నిర్వహించేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని, కాంట్రాక్టర్ అందుబాటులో లేకుంటే మళ్లీ ఇబ్బందులు పడాల్సివస్తుందని వివరించారు. దీనిపై క్రీడాశాఖ మంత్రి కూడా దృష్టి సారిస్తున్నారని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇప్పటికే తమకు ఆదేశాలు వచ్చాయన్నారు. ఎప్పటిలోపు స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేస్తారనేది స్పష్టంగా చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్, తెలుగుయువత రాష్ట్ర నాయకులు రంజిత్, ఇంజినీరింగ్ అధికారులు, శాప్ కోచ్‌లు పాల్గొన్నారు.

# విజన్ అంటే ఏమిటో తెలుసా జగన్‌రెడ్డి?

- రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అగాధంలోకి నెట్టావు
- సంపదను సృష్టించడం రాదు.. దోచేయడమే తెలుసు
- తోక పత్రికలో ప్రజలను మభ్యపెట్టేందుకే తప్పుడు రాతలు
- నాడు చంద్రబాబు విజన్ 2020 ఫలితమే నేడు సైబరాబాద్
- నేడు విజన్ 2047 పేరుతో రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలు
- చంద్రబాబు ట్రేడ్‌మార్క్ సంపద సృష్టి..పేటెంట్ విజన్
- బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్

మంగళగిరి(చైతన్యరథం): విజన్ డాక్యుమెంట్ 2047ను డొల్ల డాక్యుమెంట్‌గా జగ న్‌రెడ్డి కరపత్రిక సాక్షి రాయడంపై బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ మండిపడ్డారు. విజన్ అంటే తెలియని జగన్‌రెడ్డి విజన్ డాక్యుమెంట్‌పై మాట్లాడ టం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. విజన్ అనేది చంద్రబాబు పేటెంట్.. ఎకనామిక్ ప్లానింగ్ అనేది చంద్రబాబు నైపుణ్యం.. సంపద సృష్టి అనేది చంద్రబాబు ట్రేడ్ మార్క్ అని విశ్లేషించారు. ఇవేమీ జగన్‌రెడ్డికి చేతకాదు..అందుకే తోక పత్రికలో తప్పుడు రాత లతో ప్రజలను మోసం చేసేందుకు, మభ్య పెట్టేందుకు చూస్తున్నాడని ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1998 జనవరి 26న చంద్రబాబు విజన్ డాక్యుమెంట్ విడుదల చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించారు..మళ్లీ నేడు 2047 పేరుతో రాష్ట్రాభివృ ద్ధికి విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. అనాడు విజన్ 2020 అంటే నవ్వారు..ఆ విజన్ ఫలితమే నేటి సైబరాబాద్..ఆ సైబరాబాదే ఉమ్మడి రాష్ట్రంలోని 294 నియోజక వర్గాల్లో ఉన్న రైతు బిడ్డలు 34 లక్షల మందికి పైగా ఉద్యోగాలను కల్పించింది..కొన్ని వందల కంపెనీలు వచ్చాయి..నేడు తెలంగాణా మొత్తాన్ని సైబరాబాద్ పోసిస్తుందంటే అతిశయోక్తి కాదన్నారు. ఆ విజన్ 2020 వలనే స్వాతంత్ర్యం వచ్చిన 50 ఏళ్ల వరకు రాష్ట్రంలో 5 వేల మెగావాట్లు ఉన్న విద్యుదుత్పత్తి.. కేవలం తొమ్మిదేళ్లలోనే 10 వేల మెగావాట్లకు చేరింది. ఈ విజన్ 2020తోనే చాలా సాగునీటి ప్రాజెక్టులు కట్టాం. ఈ విజన్ 2020 వలనే లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం..సంపద సృష్టి జరిగింది. మహిళా సాధికారత అన్నది వచ్చింది. చంద్రబాబు సృష్టించిన విజన్ డాక్యుమెంట్ వలనే అప్పటివరకు ఒక మామూలు రాష్ట్రంగా ఉన్న ఏపీ దేశంలోనే టాప్ 5 రాష్ట్రాల్లో ఒకటి చేరిందని పేర్కొన్నారు.



### రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిన చరిత్ర జగన్‌ది

అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని చీకట్లలోకి నెట్టిన జగన్‌కు విజన్ గురించి ఏమి తెలుసు. 2047 నాటికి మనకు స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు అవుతుంది. 100 ఏళ్ల స్వాతంత్ర్య భారతావనిలో మనం ఎక్కడ ఉన్నాం, ఏ విధంగా ఉండాలి, ఏ విధంగా ఉండబోతు న్నాం అనేది క్రోడీకరిస్తూ విజన్ 2047 డాక్యుమెంట్‌ను తయారు చేశాం. అధికారంలోకి రాకముందు నుండే రాష్ట్ర శ్రేయస్సు కోసం ఎలా ముందుకు వెళ్లాలి అని ప్రణాళికలు వేసుకుని అధికారం వచ్చాక ఆ ప్రణాళికలకు మెరుగులు దిద్దాం. పేదరికం నిర్మూలించ డమే చంద్రబాబు లక్ష్యం. సీఎం పదవిపై యావ తప్ప జగన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజల శ్రేయ స్సు, రాష్ట్రాభివృద్ధి పట్టదు. చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదని జగన్‌రెడ్డి చెప్ప డం విడ్డూరంగా ఉంది. రాష్ట్ర విభజన తరువాత 2014లో రాష్ట్ర ఆదాయం రూ. 29,857 కోట్లు మాత్రమే 2019 నాటికి రాష్ట్ర ఆదాయం రూ.58 వేల కోట్లు పెరిగింది. ఇది నాడు వైసీపీ విడుదల చేసిన వైట్ పేపర్‌లోనే ఉంది. దాదాపు 98% వృద్ధిని మేము సాధించాం. 2019 నుంచి 2024 మధ్య మీరు సాధించిన వృద్ధి రేటు కేవలం 63% మాత్రమే.

### ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేసి సంపద సృష్టించారా?

రాజధానిని స్మశానంగా మార్చి వృద్ధిని పాతాళంలోకి నెట్టిన మీరు సిగ్గులేకుండా మళ్లీ సంపద సృష్టి గురించి మాట్లాడుతున్నారు. మీ మాదిరి ఢిల్లీకి వెళ్లి అప్పులు అడుక్కో వడం మా నేతలకు తెలియదు. 25 సంవత్సరాల తరువాత ఎలా ఉండాలో ఈరోజు ఆలోచించడమే మా విజన్...అది జగన్‌కు అసలు అర్ధం కాదు తెలియదు. సంపద సృష్టించామని చెబుతున్నారు. వైసీపీ నేతలు తెచ్చిన కంపెనీలు ఏమిటో..ఏమి సంపద సృష్టించారో దమ్ముంటే చెప్పండి? మేము కియా, హెచ్‌సీఎల్, అశోక్ లైలాండ్ వంటి గొప్ప గొప్ప కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగ కల్పనకు, సంపద సృష్టికి కృషి చేశాం. ఒక్క సాగునీటి ప్రాజెక్టునైనా పూర్తి చేసి సంపద సృష్టించారా? మేము పూర్తి చేసిన ఒక్క పట్టిసీమ వలనే దాదాపు రూ.6 వేల కోట్ల సంపద సృష్టి జరిగింది. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో పెట్టుబడి వ్యయం ఏమైనా ఉందా? పెట్టుబడులకోసమని అప్పులు తీసుకుని చేసింది ఏంటి? జగన్‌రెడ్డి ఆర్బీఐ ద్వారా తీసుకున్న అప్పుల నుండి 2019 -20లో పెట్టిన పెట్టుబడి 34%, 2020 -21లో 36%, 2021 -22లో 32%, 2022 -23లో 14% మాత్రమే పెట్టుబడిగా పెట్టారు. 2023 -24లో 39% ఖర్చుపెట్టారు.. ఉదా: రూ.100 అప్పు తీసుకుంటే కేవలం రూ.14 మాత్రమే పెట్టుబడిగా ఖర్చు పెట్టా రు. ఇలా అయితే ఎక్కడ నుంచి వస్తుంది వృద్ధి, సంపద? మేము అధికారంలోకి వచ్చిన 2014 -2015లో 33%, 2015 -2016లో 66%, 2016 -2017లో 51%, 2017 -2018లో 57%, 2018 -2019 లో 57% శాతం తీసుకున్న అప్పుల్లో ఖర్చు పెట్టాం. మేము తెచ్చిన డబ్బుల్లో 66% వృద్ధి, పెట్టుబడుల మీద ఖర్చు పెట్టాం. మొత్తం జీఎస్‌డీపీలో ఏనాడూ మా అప్పులు 29% మించి దాటలేదు. మీ ఐదేళ్ల పాలనలో జీఎస్ డీపీలో చేసిన అప్పు 35% ఉంది.

### విద్య గురించి మాట్లాడే అర్హత ఉందా?

పిల్లల ఫీజులు కూడా కట్టకుండా రూ.4,200 కోట్లు ఎగ్గొట్టి విద్యార్థులను ఇబ్బంది పెట్టిన మీరు అసలు విద్య గురించి మాట్లాడే అర్హత ఉందా? 34 మంది ఉండే లిక్విడ్ ఇంగ్లీష్ ఎడ్జ్ ప్రైవెట్ లిమెట్ అనే సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చి దోచిపెట్టాలని చూశారు. ప్రవీణ్ ప్రకాశ్ లాంటి వ్యక్తులను అడ్డుపెట్టుకుని కాంట్రాక్టులు పిలవకుండా రూ.1000 కోట్లను విద్యా కానుకలో దోచేశారు. ఐదు లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను రిక్రూట్ చేయలేదు. స్కూళ్లకు మాత్రం రంగులు వేసి దోచుకున్నారు. బైజూస్‌కు కోట్లు కట్టబెట్టారు. ఆ బైజూ స్ రవీంద్రన్ నేడు దేశం విడిచి పారిపోయాడు. బైజూస్ దివాలా తీసింది. మళ్లీ అధికా రంలోకి వైసీపీ వచ్చి ఉంటే విద్యార్థుల బతుకు రోడ్డున పడేది. వైసీపీ చేస్తున్న పనులను ప్రచారం చేసేందుకు పీఆర్ ప్రొఫెసనల్ గ్రూప్స్‌కు రూ.40 కోట్లు కట్టబెట్టారు. ఇలాంటి మీరు విద్య గురించి మాట్లాడటం సిగ్గుచేటు. మా విజన్ డాక్యుమెంట్‌లో 20% విద్య కోసమే ఉంది.. అలాంటి డాక్యుమెంట్‌ను డొల్ల డాక్యుమెంట్ అనడం వైసీపీ నేతల విజ్ఞ తకే వదిలేయాలి.

### మెడికల్ కాలేజీలు కట్టకుండా అబద్ధాలు

మేము 17 మెడికల్ కాలేజీలు పెట్టామని డప్పు కొట్టారు. అవి ఎక్కడ ఉన్నాయో చూపించాలి. మీరు కట్టింది ఐదు మెడికల్ కాలేజీలు మాత్రమే. అవి కూడా అరకొరగా చేశారు. 12 మెడికల్ కాలేజీలకు ఫౌండేషన్ కూడా వేయకుండా కట్టామని నిస్సిగ్గా ఎలా అబద్ధాలు చెబుతున్నారు? అసలు విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసింది మీరే. నా ఎస్టీ, నా బీసీ అంటూ మాయమాటలు చెప్పి ఆయా వర్గాలకు విద్యను దూరం చేసి పైస లు ఇచ్చిన వారికే మెడికల్ సీట్లు ఇచ్చారు. రూ.1100 కోట్లతో మంగళగిరిలో కేంద్రం ఎయిమ్స్‌ను 17 నెలల్లో పూర్తి చేసినప్పుడు మీరు 17 మెడికల్ కాలేజీలను ఎందుకు కట్టలేకపోయారు డప్పు కొట్టుకోవడం తప్ప. 17 మెడికల్ కాలేజీలకు మీరు చెప్పిన అంచనా మొత్తం రూ.8,480 కోట్లు. ఇందులో రూ.3,672 కోట్లు నాబార్డ్ రుణంగా ఇచ్చింది. కేంద్రం రూ.975 కోట్లు ఇచ్చింది. అలాగే ఆరోగ్య శ్రీ నిధులను కూడా మళ్లించారు. ఇందులో జగన్‌రెడ్డి కాలేజీల నిర్మాణం కోసం చేసిన ఖర్చు కేవలం రూ.2,125 కోట్లు మాత్రమే. అందులో కూడా రూ.1400 మాత్రమే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారు. మిగిలిన డబ్బులు ఎగ్గొట్టారు. అందులో కూడా పీజీ సీట్లు ఉన్న కాలేజీలకు కేంద్రం రూ.700 కోట్లు ఇచ్చింది అంటే నికరంగా జగన్‌రెడ్డి కాలేజీల నిర్మాణానికి ఖర్చు పెట్టింది కేవలం రూ.700 కోట్లు మాత్రమే. పదే పదే అబద్ధాలు చెబితే జనాలు నమ్ముతారు అనుకుంటున్నారా జగన్‌రెడ్డి? ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్ల మెరిట్ కోటా భర్తీకి తిలోదకాలు ఇచ్చి ఏ,బీ,సీ కేటగిరీలు అంటూ సెల్ఫ్ ఫైనాన్స్‌కు తెచ్చి సీట్లు అమ్ముకున్నది మీరు కాదా? అని ప్రశ్నించారు.

### రైతులను నెలల తరబడి తిప్పుకున్నారు..

ఆర్బీకేల ద్వారా ఏదేదో చేశామని బీరాలు పలుకుతున్నారు. గత సంవత్సరం వైసీపీ ప్రభుత్వం కొన్న ధాన్యం కేవలం 8 లక్షల టన్నులు మాత్రమే. నిన్నటివరకు మేము కొనుగోలు చేసిన ధాన్యం 18 లక్షల టన్నులు. మేము 48 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేశాం. జగన్ పాలనలో ధాన్యం డబ్బుల కోసం రైతులు నెలల తరబడి ఎదురు చూసేవారు. విజన్ 2047 ప్రణాళిక అంటూ బహిరంగంగా పెట్టాం. చేతిలో పేపర్ ఉందని ఏది పడితే అది రాయడం.. అది నిజమో కాదో కూడా తెలియకుండా జగన్‌రెడ్డి మాట్లాడటం అనైతిక చర్య. జగన్ రెడ్డి ఇప్పటికైనా అసెంబ్లీకి రావాలి. ప్రజల సమస్యలపై చర్చించాలి. కాని అబద్ధపు రాతలు, అబద్ధపు మాటలు మానుకోవాలని హితవుపలికారు.

# పసుపు జెండా సత్తా చాటిన వెంకటాపురం

- గ్రామం మొత్తానికి టీడీపీ సభ్యత్వం
- రికార్డు సృష్టించిన మాజీమంత్రి పరిటాల సునీత

అనంతపురం (చైతన్యరథం): ఎన్ని కష్టాలు ఎదురైనా ఎత్తిన పసుపు జెండా దించకుండా నాలుగు దశాబ్దాలుగా ప్రజాసేవలో నిమగ్నమైంది పరిటాల కుటుంబం. అరాచక శక్తులకు ఎదురొడ్డి ప్రాణాలను ఫణంగా పెట్టిన దివంగత మాజీ మంత్రి పరిటాల రవి స్వగ్రామం.. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వెంకటాపురం. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో సరికొత్త రికార్డు దిశగా ముందుకు దూసుకు వెళుతోంది. ఈ నేపథ్యంలో వెంకటాపురంలో పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సరికొత్త రికార్డు సృష్టించారు. వెంకటాపురం గ్రామంలో మొత్తం 581 ఓట్లకు గాను 13 మంది అనారోగ్యం, ఇతర కారణాలతో చనిపోయారు. గ్రామంలో ప్రస్తుతం ఓటర్లుగా ఉన్న 568 మంది సునీత నేతృత్వంలో టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రజలంతా టీడీపీ సభ్యత్వం తీసుకోవడంపై పార్టీ అధిష్టానం అభినందనలు తెలిపింది. వెంకటాపురం స్ఫూర్తిగా రాష్ట్రవ్యాప్తంగా కేడర్ యావత్తు ఉత్సాహంగా సభ్యత్వ నమోదులో పాలుపంచు కోవాలని తెలుగుదేశం పార్టీ విజ్ఞప్తి చేసింది.



చైతన్యరథం

# అన్నదాత హంతకుడు జగన్‌రెడ్డి!



అన్నపూర్ణగా పేరుగాంచిన రాష్ట్రంలో అన్నదాత కంట కన్నీరు పెట్టించి వారి జీవితాలు తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయేలా చేసిన రైతు ద్రోహి' జగన్‌రెడ్డి. రైతాంగ సమస్యలపై అవగాహన లేని ఆయన ముఖ్యమంత్రి పదవిలో ఉండగా ఏ రోజూ రైతాంగ సమస్యలు, సంక్షేమాన్ని పట్టించుకోలేదు. రాష్ట్ర చరిత్రలో వ్యవసాయాన్ని, రైతాంగాన్ని ఇంతగా విస్మరించిన ఏకైక ప్రభుత్వం జగన్‌రెడ్డి ప్రభుత్వమే. రైతులకు పథకాలు, సబ్సిడీలు అందకుండా చేసి.. కనీస గిట్టుబాటు ధర లేకుండా చేసి.. ఆత్మహత్యలకు పురిగొల్పి.. రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిన ఏకైక పాలకుడు జగన్‌రెడ్డి అనటంలో సందేహం లేదు.

## జగన్ పాలన కౌలు రైతులపాలిట కష్టాలు

రాష్ట్రంలో 70% భూమి సాగు చేస్తున్న కౌలు రైతుల్లో బడుగు బలహీనవర్గాలే వారే ఎక్కువ. కౌలు రైతులను ఆదుకుంటామని, ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎన్నికల ముందు అనేక హామీలిచ్చినా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కౌలు రైతులను పట్టించుకోలేదు. ప్రతి రైతు కుటుంబానికి రూ.13,500 చొప్పున ఏడాదికి రూ.2073 కోట్లు.. ఐదేళ్లకు రూ.10,365 కోట్లు ఇవ్వాలి. కానీ రాష్ట్రంలో మొత్తం 24 లక్షల మంది కౌలు రైతులు ఉంటే ఏడాదికి సరాసరిన 1,07,627 మందికి చొప్పున ఐదేళ్లలో రూ.726 కోట్లు మాత్రమే ఇచ్చారు. రైతుబిడ్డనని చెప్పే జగన్ కౌలు రైతులకు రూ.9,639 కోట్లు ఎగ్గొట్టారు. పైగా తాను ఇచ్చిన ఇంత భారీ మొత్తాన్ని ఒకే విడతలో రైతుల చేతికి అందించడం దేశ చరిత్రలో ఎక్కడా లేదంటూ బీరాలు పలికాడు. రైతు భరోసా కేంద్రానికి వెళితే అక్కడ సీసీఆర్‌సీ కార్డు అందుబాటులో ఉంటుందన్న జగన్ హామీ నీటి మీద రాతే అయింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కౌలు రైతులకు మాత్రమే అరకొరగా రైతు భరోసా వర్తింపజేశారు. వారిలోనూ అందరికీ సాయం చేయలేదు.

## భరోసానివ్వని రైతు భరోసా

ఎన్నికలకు ముందు ఊరూరా తిరిగిన జగన్‌రెడ్డి రూ.12 వేలు రైతు భరోసాగా ఇస్తానని ప్రగల్భాలు పలికి గెలిచాక మాట మార్చి రాష్ట్ర వాటా..కేంద్ర వాటా అంటూ కోతలు పెట్టాడు. రైతు భరోసా పేరుతో ఒక్కో రైతుకు రూ.7500 చేతిలో పెట్టి... కేంద్రం ఇస్తున్న రూ.6000 కూడా తన గొప్పగా చెప్పుకున్న నీచుడు.. అంతేకాక మూడు విడతల్లో ఇచ్చి ప్రజలను మభ్య పెట్టాడు. తానేదో రైతులకు మేలు చేస్తున్నట్లు డాంబికాలు పలకడమే గాని రైతులకు చేసింది ఏమీలేదు.. అగ్రవర్ణాల కౌలు రైతులకు కులం పేరుతో విడదీసి వారికి కౌలు రైతుకు అందాల్సిన డబ్బును కూడా నిలిపేసిన ఘనుడు జగన్‌రెడ్డి. దేశంలో ఎక్కడా ఇలా కులం ఆధారంగా రైతుకు అందే సాయం నిలపలేదు. 15.36 లక్షల మంది ఉన్న కౌలు రైతులను 1,58,123 మందికి తగ్గించారు. (ఆర్టీఐ ఆధారం). ఇది నమ్మకద్రోహం కాదా?

## జగన్‌రెడ్డి పాలనలో రైతు ఆత్మహత్యల్లో టాప్‌లో ఏపీ

జగన్‌రెడ్డి పాలనలో రైతు వ్యతిరేక విధానాలతో రైతు ఆత్మహత్యల రాష్ట్రంగా మారిపోయిందనేది ముమ్మాటికీ నిజం. ఎందుకంటే కౌలు రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 2వ స్థానం, రైతు ఆత్మహత్యల్లో 3వ స్థానం లోకి చేరిందంటే జగన్ రెడ్డి చలవేకదా.. రాష్ట్రంలో వైసీపీ హయాంలో 3 వేల పైచిలుకు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారనేది సత్యం. కనీసం ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం రూ.5లక్షల నుంచి 7 లక్షలకు పెంచుతామని గొప్పగా చెప్పారు. 5 ఏళ్లలో 672 కుటుంబాలకు కేవలం రూ.47 కోట్లు మాత్రమే ఇచ్చారు. కనీసం పరిహారం కూడా సరైన సమయంలో అందించకుండా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను రోడ్డున పడేశాడు..గత ఐదేళ్లలో ఏ ఒక్క రైతు కుటుంబాన్ని పరామర్శించిన దాఖలాలు కూడా లేవు. ఒక దొంగలా పరదాల చాటున దాక్కున్న జగన్‌రెడ్డికి రైతుల కష్టాలు ఎందుకు అర్థం అవుతాయి.

## ధాన్యం సేకరణలో రైతుకు తీవ్ర అన్యాయం

జగన్ పాలనలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కుంభకోణాల మయంగా మారింది.ధాన్యంకొనుగోలు చేయాలంటే 75కిలోల ధాన్యంబస్తాకు రూ.100 నుంచి రూ.200వరకు అదనంగా వసూలుచేశారు. రవాణా, హమాలీ ఖర్చులన్నీపెట్టుకుని వాహనంలోకి బస్తాలెక్కించి మిల్లులకుపంపిస్తే ఎదురు సొమ్ము చెల్లించాలని మిల్లర్లు డిమాండ్‌చేసిన వైనం వైసీపీ హయాంలో జరిగింది. ఎకరం వరి సాగుకు రూ.60వేల దాకా ఖర్చవు తుంటే వైసీపీ ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.6 వేలు మాత్రమే. అంటే 10శాతం అన్నమాట. అంతేకాక వైసీపీ నేతలు, దళారులు, మిల్లర్లు కలిసి రైతులను దోచుకున్నారు. క్వింటాకు 20 కిలోల ధాన్యాన్ని అదనంగా గుంజుకున్నారు.

## నాడు ఫేక్ అకౌంట్లతో రూ.150 కోట్ల అవినీతి

2800 ఫేక్ ఖాతాలు సృష్టించి దాదాపు రూ.150 కోట్ల అవినీతి జరిగిందని సాక్షాత్తూ సివిల్ కార్పొరేషన్ ఎండీ వీరపాండ్యన్ ధృవీకరించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఈ సమయానికి 8 లక్షల టన్నుల ధాన్యం సేకరణ చేస్తే కూటమి ప్రభుత్వంలో ఈసమయానికి 25లక్షల టన్నుల ధాన్యం సేకరణ జరిగింది. ఈ విషయంతో రైతులను ఏ విధంగా దగా చేశారో అర్థమవుతుంది. ధాన్యం సొమ్ము చెల్లింపులో మూడు నెలలు జాప్యం చేశాడు జగన్‌రెడ్డి. కూటమి ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో జమ చేసింది. ఇదిరా మంచి ప్రభుత్వం అంటే అనేలా కూటమి ప్రభుత్వం రైతుల మెప్పుపొందింది.

## జగన్‌రెడ్డి రైతన్నకు చేసిన నష్టం వివరాలు (కోట్లలో)

| | |
|---|---|
| 43 లక్షల టన్నుల ధాన్యంపై | రూ.2,580 కోట్లు |
| తేమ పేరుతో | రూ.1000 కోట్లు |
| బియ్యం కుంభకోణం | రూ.7000 కోట్లు |
| మొత్తం నష్టం | రూ.51,080 కోట్లు |

## ఇన్‌పుట్ సబ్సిడీ

2016-17లో ఒక్క ఏడాదే చంద్రన్న రూ.1,820కోట్లు ఇచ్చారు. ఐదేళ్లలో రూ.3,759 కోట్లు ఇచ్చారు.40లక్షల మందికి లబ్ది జరిగింది. వైసీపీ పాలనలో రూ.15 వేల పంట ఉత్పత్తులను రైతులు కోల్పోతే జగన్‌రెడ్డి 29-12-20న రూ.646 కోట్లు చెల్లించి చేతులు దులుపుకున్నారు.

## డెయిరీ రైతుల సమస్యలు

అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాదిలో సహకార రంగాన్ని పునరుద్ధరిస్తామని చెప్పి..రెండో ఏడాది నుంచి సహకార డెయిరీలకు పాలు పోసే ప్రతి పాడి రైతుకు లీటరుకు రూ.4 చొప్పున రాయితీ ఇస్తామని హామీ ఇచ్చి మడమ తిప్పారు. చిత్తూరు డెయిరీని ఏకంగా 99 ఏళ్ల పాటు లీజుకిచ్చారు. ఎన్నికలకు ముందు లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామనే హామీపై మాటతప్పి మడమతిప్పి పాడి రైతులకు ద్రోహం చేస్తున్నారు. రూ.4 బోనస్ కింద రైతులకు రూ.1,108 కోట్లు జగన్‌రెడ్డి చెల్లించనే లేదు. పైగా జగన్ పరాయి రాష్ట్ర అమూల్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు.

## అన్నదాతలను ఆదుకున్న చంద్రన్న (2014-19)

| | |
|---|---|
| 1. రైతు రుణమాఫీ | రూ.15,279 కోట్లు |
| 2.పంట బీమా | రూ.4,007 కోట్లు |
| 3.ఇన్ ఫుట్ సబ్సిడీ | రూ.3,759 కోట్లు |
| 4.ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులు | రూ.6,278 కోట్లు |
| 5.మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ | రూ.3,556 కోట్లు |
| 6.వడ్డీ లేని రుణాలు | రూ.1700 కోట్లు (డి) |
| 7.యాంత్ర పరికరాలు, రైతు రథం | రూ.1,277 కోట్లు |
| 8.మైక్రో ఇరిగేషన్ | రూ.1250 కోట్లు |
| 9.మెగాసీడ్ పార్క్ | రూ.670 కోట్లు |
| 10.పెరటి జంతువుల అభివృద్ధి కోసం (కోళ్లు, మేకలు, గొర్రెలు) | రూ.575 కోట్లు |
| 11.కోళ్ల పరిశ్రమకు చేయూత | రూ.573 కోట్లు |
| 12.ఉద్యానరంగం అభివృద్ధికి చేయూత | రూ.424 కోట్లు |
| 13.నాణ్యమైన ఫీడ్ కోసం ఫాదర్ సెక్యూరిటీ పాలసీ | రూ.250 కోట్లు |
| 14.సూక్ష్మపోషకాలు | రూ.247 కోట్లు |
| 15.మార్కెట్ యార్డుల అభివృద్ధికి | రూ.242 కోట్లు |
| 16.యంత్ర పరికరాల సబ్సిడీ | రూ.202 కోట్లు |
| 17.రైతుబంధు పథకం | రూ.186 కోట్లు |
| 18.మౌలిక వసతులకు మార్కెటింగ్ శాఖ ఖర్చు పెట్టిన నిధులు | రూ.109 కోట్లు |
| 19.కోల్డ్ స్టోరేజీల అభివృద్ధికి | రూ.65 కోట్లు |
| 20.సెరీ కల్చర్ అభివృద్ధికి సాయం | రూ.63.61 కోట్లు |
| 21.పశువుల బీమా | రూ.50 కోట్లు |
| 22.64 రైతుబజార్ల అభివృద్ధికి | రూ.10 కోట్లు |
| **మొత్తం** | **రూ.40,772 కోట్లు** |

## ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో దగా పడ్డ రైతు

| | |
|---|---|
| 1. రైతు భరోసా | రూ.14,000 కోట్లు |
| 2.పంటల బీమా | రూ.6,684 కోట్లు |
| 3. ఇన్ ఫుట్ సబ్సిడీ | రూ.1,834.78 కోట్లు |
| 4. సున్నా వడ్డీ పంట రుణాలు | రూ.1834.55 కోట్లు |
| 5. వైఎస్ఆర్ యంత్రసేవా పథకం | రూ.690 కోట్లు |
| 6. శనగ రైతులకు బోనస్ | రూ.300 కోట్లు |
| 7. ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | రూ.85 కోట్లు |
| **మొత్తం** | **రూ.25,428 కోట్లు** |

## రైతులకు కూటమి ప్రభుత్వం భరోసా

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు మేలు చేసే దిశగా కృషి చేస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో ఉన్న ధాన్యం బకాయిలను రూ.1,674 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసి రైతును ఆదుకుంది. అంతేకాకుండా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు సాగుదారుల హక్కు చట్టం -2024 తీసుకువచ్చి రైతుకు దన్నుగా నిలబడింది. ఈ-పంట ద్వారా 21 జిల్లాల్లో పంట నష్టపోయిన 1.90 లక్షల మంది రైతులకు రూ.284.56 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ.4,500 కోట్లు, బుడమేరు బాధిత రైతులకు 20 రోజుల్లోనే రూ.320 కోట్లు, జూలైలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు రూ.36 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా 1.44 లక్షల మంది రైతులు పంట నష్టపోగా పరిహారంగా రూ.159.2 కోట్లను మంజూరు చేసి ఇది కదా మంచి ప్రభుత్వం అనేలా కూటమి ప్రభుత్వం దూసుకుపోతోంది.

- తోట నిర్మలా జ్యోతి
అనలిస్టు

# శ్రీకాకుళం జిల్లాలో హత్యా రాజకీయాలకు తావు లేదు

- మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ
- టీడీపీ నేత హత్యకు కుట్రపై ఆగ్రహం



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లాలో హత్యా రాజకీయాలకు స్థానం లేదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పలాసలో టీడీపీ నేత హత్యకు కుట్రపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్, ఎస్పీతో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. వైసీపీ నేతలు ఐదేళ్లపాటు హత్యా రాజకీయాలు ప్రోత్సహించారని, అధికారం కోల్పోయినా అదే పద్ధతి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. కుట్ర వెనక ఎంతటివారున్నా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పలాస పట్టణానికి చెందిన ఓ టీడీపీ నేత హత్యకు కుట్ర జరుగుతోందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుసుకున్న పోలీసులు.. ముందస్తుగానే నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం వార్తలు వచ్చాయి. వారంతా బీహార్ నుంచి వచ్చారని, టీడీపీ నేతను హతమార్చేందుకు రూ.10 లక్షలు సుపారీ తీసుకున్నారని సమాచారం రావడంతో ముఠాకు చెందిన ముగ్గురిని టెక్కలి దగ్గర పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారి దగ్గర నుంచి నాటు తుపాకులు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. హత్యకు సుపారీ ఇచ్చిన వారి వివరాలు నిందితులు వెల్లడించడంతో వారిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# దొర కాదు దోపిడీ దొంగ

- మాజీ డీసీఎం రాజన్న దొర అవినీతిపై విచారణ జరపాలి
- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం దారూ నాయక్ డిమాండ్



అమరావతి (చైతన్యరథం): గత ఐదేళ్లు వైకాపా పాలనలో రాజన్న దొర గిరిజనులను అడ్డంగా దోచుకొని, అన్ని వ్యవస్థలనూ నిర్వీర్యం చేశారని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు యం దారు నాయక్ టీడీపీ మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్లు దోపిడీ పాలన సాగిందన్నారు. నేల, నీరు, ఖనిజం.. కన్ను పడిందల్లా కాజేశారని ఆరోపించారు. ఈ కారణంగానే ప్రజలు వైకాపాను అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో గిరిజన యువత నిర్వీర్యమైపోయిందన్నారు. గత వైకాపా పాలనలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని నిర్వీర్యం చేసి రాజన్న దొర కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారన్నారు. గత వైకాపా పాలనలో ఏజెన్సీ గిరిజన పంచాయితీ ల నిధులను రాజన్న దొర స్వాహా చేశారన్నారు. పెసా చట్టాన్ని ఉల్లంఘించి హైడ్రో పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో లక్షలాది గిరిజనుల అటవిభూములను అదానీ, అరబిందో, గ్రీన్ కో, షిరిడీ సాయి, ఇండోసాల్ లాంటి బడా కంపెనీలకు దారదత్తం చేసి కోట్ల రూపాయల కమిషన్ దండుకున్నారని ధ్వజమెత్తారు.

# సభ్యత్వ నమోదులో రికార్డ్ సృష్టించిన టీడీపీ

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ దూసుకుపోతూ, సరికొత్త రికార్డును సృష్టించిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ పేర్కొన్నారు. అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యువత ఎక్కువగా తెలుగుదేశం పార్టీవైపు చూపుతున్నారన్నారు. పార్టీకి అతి ముఖ్యమైన బలం కార్యకర్తలేనని చెప్పారు వారి భవిష్యత్తు కోసం వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపడటం కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికి 75 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. టీడీపీ అధినేత ముఖమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. కష్టపడి పనిచేసిన వారికి తెలుగుదేశం పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీకి సేవచేసినవారికి ఎస్సీ ఎస్టీ బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినట్లు రమేష్ తెలిపారు.

## ఆర్ - 5 జోన్‌లో పట్టాలు పొందిన వారికి

# సొంత ఊళ్ళలోనే ఇళ్ల స్థలాలు

- గతంలో చెప్పిన విధంగానే అమరావతి మాస్టర్ ప్లాన్ అమలు
- 9 తొమ్మిది నెలల్లో అధికారుల నివాసాలు సిద్ధం చేస్తాం
- ఏడాదిన్నరలో రోడ్ల నిర్మాణం పూర్తి
- నీరుకొండలో భారీ ఎన్టీఆర్ విగ్రహం
- మంత్రి నారాయణ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిలోని ఆర్ - 5 జోన్‌లో పట్టాలు పొందిన వారికి గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని వారి సొంత ఊళ్ళలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయా లనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా వ్యవహరిం చిందన్నారు. త్వరలోనే అమరావతి రైతుల సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేసారు. మంగళగిరి మండలం నీరుకొండలో మాదల గోవర్ధన్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా పేదలకు సేవ చేస్తున్న ఎంజీఆర్ ట్రస్టను మంత్రి నారాయణ అభినందించారు. పేదల కోసం విద్య, వైద్య సేవలందించడాన్ని అభినం దించారు. ప్రభుత్వం కూడా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తోందన్నారు. మంగళగిరిలో ఎయిమ్స్‌ను గత టీడీపీ ప్రభుత్వంలోనే ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రఖ్యాత వైద్య సంస్థలు అమరావతికి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ తెలిపారు.

### తొమ్మిది నెలల్లో అధికారుల నివాసాలు పూర్తి

రాజధాని కోసం భూములిచ్చిన రైతులను గత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టిందన్నారు. గత ప్రభుత్వం అమరావతి పనులను అర్ధాంతరంగా నిలిపివేసిందని, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు కూడా చెల్లించలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్లతో గతంలో చేసుకున్న ఒప్పందా లను రద్దు చేసి ఇంజనీర్ల కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తున్నామన్నారు. ఈ ప్రక్రియ జరగడానికే ఆరు నెలల సమయం పట్టిందన్నారు. అయితే ఇప్పటికే రాజధానిలో 20 వేల కోట్లకు పైగా పనులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపిందని, నాలుగైదు రోజుల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభమవు తుందని మంత్రి నారాయణ చెప్పారు. ఏడాదిన్నరలోగా రోడ్లు పూర్తి చేస్తాం. రాబోయే 9నెలల్లో అధికారుల నివాసాలు కూడా సిద్ధం చేస్తాం. మూడేళ్లలో రాజధానిలో ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని గ్రామం నీరుకొండలో భారీ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు మంత్రి చెప్పారు. త్వరలోనే విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభి స్తామన్నారు. రాజధానిలో రైతుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు ధనేకుల రామారావు, మాదాల రాజేంద్ర, కాటూరి సుబ్బారావు, టీడీపీ సీనియర్ నాయకులు బెల్లంకొండ నరసింహారావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, కాటూరి మెడికల్ కాలేజీ అధినేత సుబ్బారావు, ఏపీ రాస్ ఎండీ మాదాల అనిత, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టల..

# పనుల్లో వేగం పెంచాలి

- భూసేకరణ, అటవీ అనుమతులు త్వరితగతిన కొలిక్కితేవాలి
- 2026, డిసెంబర్ నాటికి పనుల పూర్తి లక్ష్యంగా పెట్టుకోవాలి
- అధికారులకు మంత్రి జనార్ధన్ రెడ్డి ఆదేశం
- పనుల పురోగతిపై టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్ష



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలోని ఆర్ అండ్ బీ శాఖ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారులు, రైల్వే, అటవీ, రెవెన్యూ, గనుల శాఖ ఉన్నతాధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు.

రాష్ట్రంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులు (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా - ఎన్‌హెచ్‌ఏఐ), కేంద్ర రోడ్లు, రవాణా, హైవే మంత్రిత్వశాఖ (ఎంఓఆర్‌టీహెచ్) ఆధ్వర్యంలో), రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ కమిటీ చర్చించింది. నిర్ణీత కాల వ్యవధిని పెట్టుకుని ఆయా ప్రాజెక్టుల పనులు సకాలంలో ప్రారంభించి, పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని అధికారులను మంత్రి జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా ఈ సమావేశంలో నేషనల్ హైవేలు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ క్లియరెన్స్, నిధులు విడుదల, అలైన్‌మెంట్ మార్పులు, క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఆయా శాఖల మధ్య సమన్వయం వంటి సమస్యల పరిష్కారానికి మంత్రి ఆధ్వర్యంలోని టాస్క్‌ఫోర్స్ కమిటీ పలు కీలక సూచనలు చేసింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు జాతీయ రహదారులకు సంబంధించి అన్ని పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి.. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో నేషనల్ హైవే పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఇందుకనుగుణంగా జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ, అటవీ క్లియరెన్స్, మైనింగ్ సమస్యలను నిర్దిష్టమైన కాలపరిమితిలో పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను డిసెంబర్ 31 నాటికి 60 శాతం, జనవరి 31 నాటికి 100 శాతం పూర్తి చేస్తామని మంత్రికి రెవెన్యూ అధికారులు తెలిపారు.. అలాగే అటవీ క్లియరెన్స్ సమస్యలను జనవరి 15 నాటికి 70 శాతం, ఫిబ్రవరి 15 నాటికి 100 శాతం పరిష్కరిస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో నేషనల్ హైవే ప్రాజెక్టులకు సంబంధించి 23 అటవీ క్లియరెన్స్ ప్రాజెక్టుల పనులు అపరిష్కృతంగా ఉండగా, ఇందులో 18 పనులు ఇప్పటికే పురోగతిలో ఉండగా.. వీటిలో 9 అటవీ క్లియరెన్స్ సమస్యలను జనవరి 15 నాటికి, మిగిలిన 9 అటవీ క్లియరెన్స్ సమస్యలను ఫిబ్రవరి 15 నాటికి పరిష్కరిస్తామని అటవీ శాఖ అధికారులు తెలియజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిను పనుల పురోగతిపై అధికారుల నుంచి మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. 2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకుని, అధికార యంత్రాంగం పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నూతన రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి రైల్వే శాఖ నిధులతోనే భూసేకరణ ప్రక్రియ, రైల్వే లైన్ పనులను పూర్తి చేయాలని రైల్వే శాఖ అధికారులకు మంత్రి సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈఎన్‌సీ (ఆర్‌అండ్‌బీ) వి. రామచంద్ర, ఆర్‌అండ్‌బీ సీఈలు శేషు కుమార్, మాధవి సుకన్య, ఎంఓఆర్‌టీహెచ్ ఆర్ఓ రాకేష్ కుమార్, ఎన్‌హెచ్‌ఏఐ పీడీ పార్వతీశం అటవీ శాఖ కన్సర్వేటివ్ ఆఫీసర్ దీప, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌కి విశేష ఆదరణ

- విశాఖ ప్రజా దర్బార్‌కి బారులు తీరిన బాధితులు
- వినతులు స్వీకరించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): వీఎంఆర్డీఏ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.వి ప్రణవ్ గోపాల్ నేతృత్వంలో ప్రారంభించిన ప్రజాదర్బార్‌కి విశేష ఆదరణ లభించింది. గత వారంలో కంటే భారీగా భాదితుల సంఖ్య పెరిగింది. పెద్ద సంఖ్యలో భాదితులు మున్సిపల్ కార్యాలయానికి తరలివచ్చారు. సమాచారం అందుకున్న వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్‌లు మూడో అంతస్తు నుంచి కిందకి వచ్చి స్వయంగా బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి విస్తరణకి సంబందించి బాధితులతో స్వయంగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం బాధితుల సమస్యలు తెలుసుకున్న గోపాల్... సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్‌కి వచ్చిన అర్జీల పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని సూచించారు. సోమవారం మొత్తం 15 అర్జీలు రాగా వాటిలో పరిపాలన-6, ప్లానింగ్-5, భూ సేకరణ-1, రెవెన్యూ -2 మిగిలినవి ఇతర విభాగాలకు చెందినవిగా ఉన్నాయి. అలానే రహదారుల విస్తరణకి సంబందించిన అభ్యంతరాలు సుమారు 200 వరకూ వచ్చాయి. ప్రజా దర్బార్‌కి వీఎంఆర్డీఏ విభాగ అధిపతులు శిల్ప, వేణుగోపాల్, పరిపాలన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. వీఎంఆర్డీఏకి చెందిన సమస్యలు ఉంటే ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా దర్బార్‌కి వచ్చి వారి అర్జీలు సమర్పించాలని చైర్మన్ ఎం.వి ప్రణవ్‌గోపాల్ కోరారు. తాను స్వయంగా పాల్గొని అర్జీలు స్వీకరిస్తానని తెలిపారు.

# అరకు కాఫీ ప్రత్యేకతే వేరు !



అరకువేలి (చైతన్యరథం): దేశంలోనే అరకు కాఫీ టాప్ బ్రాండ్స్‌లో ఒకటి అని, వందేళ్ల నాటి చరిత్ర కలిగిన ఈ కాఫీకి ప్రపంచ మార్కెట్లో మంచి గుర్తింపు ఉందని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. సోమవారం అరకువేలిలోని కాఫీ తోటలను ఆయన పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు సేకరించారు. అరకువేలి మండలం సుంకరమెట్ట, బిసుపురం గ్రామాల పరిధిలోని కాఫీ తోటలను కిడారి శ్రావణ్ కుమార్ పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... అరకులో పండే కాఫీ పంటకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, ఇక్కడ లభించే అరుదైన కాఫీ పంటకు గుర్తింపు తీసుకురావడంలో ముఖ్యమంత్రి విశేషంగా కృషి చేశారని అన్నారు. మరికొద్ది రోజుల్లో పంట చేతికి రాబోతుందని, రైతులు ఈ విషయాన్ని గుర్తుంచుకుని పంటను దళారులకు కాకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే జీసీసీకి విక్రయించాలని కోరారు. రైతులకు సైతం తమ సంస్థ మంచి రేటు కల్పిస్తుందని, నాణ్యమైన పంటను జీసీసీ కొనుగోలు చేస్తుందన్నారు. దళారుల చేతిలో రైతులు మోసపోకూడదని జీసీసీ చెల్లించే ధర ఏ సంస్థ కూడా ఇవ్వడం లేదని, రైతులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. రైతులకు రాబోయే రోజుల్లో రుణాలు కల్పిస్తామని శ్రావణ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ శశి భూషణంనాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ త్రినాధ్, అరకు అసెంబ్లీ ఆర్గనైజషన్ సెక్రటరీ దన్నయిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో హెలిపెడ్ కోసం గుమ్మలక్ష్మీపురం హెచ్ గ్రౌండ్‌ను ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరితో కలిసి కలెక్టర్ శ్యాంప్రసాద్ పరిశీలించారు.

# పలాసలో టీడీపీ నాయకుడి హత్యకు కుట్ర




పలాస పట్టణానికి చెందిన ఓ టీడీపీ నేతను హత్య చేసేందుకు ఓ ప్రధాన పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. విషయం తెలుసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసినట్లు సమాచారం. వారు బిహార్ నుంచి వచ్చారని తెలిసింది. హతమార్చేందుకు రూ.10 లక్షలు సుపారీ తీసుకున్నారని సమాచారం రావడంతో టెక్కలి దగ్గర ముఠాలో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారని.. నాటు తుపాకులు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. హత్యకు సుపారీ ఇచ్చిన వారి వివరాలు నిందితులు వెల్లడించడంతో వారిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పోటీలు

విశాఖ (చైతన్యరథం): : కేంద్రప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీలో ఆరురోజుల పాటు జరిగిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-24' పోటీలు సోమవారంతో ముగిశాయి. విజేతలుగా నిలిచిన స్మార్ట్ ఎడ్యుకేషన్పై కొత్త టెక్నాలజీ, సంప్రదాయేతర ఇంధన వనరుల రంగంలో నూతన సాంకేతిక పరికరాల్ని రూపొందించిన బన్నారి ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ (తమిళనాడు), బీఎన్ఎమ్ టెక్నాలజీ ఇన్స్టిట్యూట్ (కర్ణాటక), హిందుస్థాన్ కాలేజీ టెక్నాలజీ ఇంజినీరింగ్ (కోయంబత్తూరు) భిలాయ్ ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ (ఛత్తీస్గఢ్) తదితర విద్యాలయాల విద్యార్థి బృందాలకు గీతం ఇన్చార్జి వీసీ ఆచార్య వై. గౌతమ్రావు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఏఐసీటీఈ డైరెక్టర్ గరమరో హెల, ఇన్నోవేషన్ విభాగం సహాయ డైరెక్టర్ డాక్టర్ ఎలగోవన్, కార్యక్రమ సమన్వయకర్త బి. రాజ్కుమార్ తదితరులు విద్యార్థుల్ని అభినందించారు.




# రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలి

లక్కవరపుకోట (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 6వ తేది నుంచి జనవరి 8, 2025 వరకు సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎల్.కోట మండలం ఎల్.కోట గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవిన్యూ సదస్సులో శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. గ్రామస్థాయిలో భూమి తగాదాలు, రీ సర్వే అవకతవకలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రతి మండలంలో ఒక గ్రామంలో రోజుకు ఒకసారి సమావేశాలు జరుగుతాయని ఆమె తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.





## చదువులో రాణించిన రైతు బిడ్డ... ఒకేసారి రెండు ఉద్యోగాలు

నరసన్నపేట (చైతన్యరథం): నరసన్నపేట మండలం ముద్దాడపేట గ్రామానికి ముద్దాడ వంశీ తన ప్రతిభతో ఒకేసారి రెండు సర్కారీ కొలువులు సాధించారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ముద్దాడ తాతారావు, అప్పమ్మల కుమారుడైన ఈ యువకుడు బీఎస్ ఎఫ్ జవాన్గా, సీఆర్పీఎఫ్ ట్రేడ్స్ మెన్ ఎంపికయ్యాడు. శ్రీకాకుళంలోని ఒక ప్రైవేటు కళాశాలలో డిగ్రీ వరకు చదివాడు. అనంతరం హైదరాబాద్లో పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకున్నాడు. ఏ ఉద్యోగంలో చేరాలన్నది ఇంకా నిర్ణయం తీసుకోలేదని వంశీ తెలిపాడు. ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు అభినందించారు.

# రాష్ట్రాన్ని వణికిస్తున్న చలి తీవ్రత... జి. మాడుగులలో 5.7 డిగ్రీల నమోదు

విశాఖ (చైతన్యరథం): రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకి పెరుగుతోంది. రాత్రివేళల్లో అయితే చలికి రోడ్లపై జనసంచారం తగ్గింది. ఇక ఏజెన్సీ ప్రాంతాలను గడగడలాడిస్తోంది. కొన్ని జిల్లాల్లో రెండు రోజులుగా చలిగాలులు వీస్తున్నాయి. ఉదయం 9 గంటల వరకు పొగమంచు ప్రభావం కనిపిస్తోంది. శనివారం రాత్రి దాదాపుగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లోనూ కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం కుంతలాంలో కనిష్ఠ ఉష్ణోగ్రత 5.7 డిగ్రీలు నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఇదే అతి తక్కువ ఉష్ణోగ్రత కావడం గమనార్హం. అదే జిల్లాలోని జిల్లాలోని జి.మాడుగులలో 6.2, డుంబ్రిగుడలో 7.9 డిగ్రీలుగా నమోదయ్యాయి. ఆ జిల్లాలో ఎక్కువ ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 10 డిగ్రీల లోపే పడిపోయాయి. శ్రీకాకుళం, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, అనంతపురం, విజయనగరం, చిత్తూరు, కర్నూలు, నంద్యాల, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, కాకినాడ తదితర జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తగ్గాయి. మరో రెండు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు వాతావరణం ఒక్కసారిగా మారడంతో సీజనల్ వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లినప్పుడు తప్పకుండా ముఖానికి మంకీ క్యాప్, మఫ్లర్ వంటివి ధరించాలని చెబుతున్నారు. చలికాలంలో వృద్ధులు, శ్వాసకోస వ్యాధులతో ఇబ్బందులు పడేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. రక్తపోటు, హృద్రోగ బాధితులు తమ ఆరోగ్యంలో ఏమాత్రం తేడా కనిపించినా అశ్రద్ధ చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు వివరిస్తున్నారు.



# శెట్టిబలిజలకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గీత కులాలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అధిక ప్రాధాన్యమిచ్చారని కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. తూర్పుగోదావరి రాజమహేంద్రవరం లాలాచెరువులో శెట్టిబలిజ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, 15 మంది డైరెక్టర్ల ప్రమాణస్వీకారోత్సవం, శెట్టిబలిజ వెన్నుదన్ను సభ శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం (ఆర్‌ఎస్) అధ్యక్షతన ఆదివారం రాత్రి జరిగింది. కుడుపూడి సత్తిబాబు, 15మంది డైరెక్టర్‌లతో ఆర్‌ఎస్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మంత్రి మా ట్లాడుతూ శెట్టిబలిజ జాతి పిత దొమ్మేటి వెంకటరెడ్డి కాంస్య విగ్రహాన్ని రాజమహేంద్రవరం లాలాచెరువు సెంటర్‌లో ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని, వేమగిరి సెంటర్లో కూడా దొమ్మేటి విగ్రహాన్ని పెట్టుకుంటామన్నారు. గీత కులాలకు కూటమి ప్రభుత్వ సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 5నెలలోనే లిక్కర్ పాలసీలో 10శాతం రాయితీ ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం శెట్టిబలిజ కార్పొరేషన్‌ను నిర్వీ ర్యం చేస్తే చంద్రబాబు సీఎం అయ్యాక కార్పొరేషన్లను బలోపేతం చేసి నిధుల కేటాయింపులు చేస్తున్నారన్నారు. శెట్టిబలిజలను తెలంగాణలో ఓసీలుగా పరిగణిస్తున్న తరుణంలో తమ సీఎం చంద్రబాబు దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు.

# సాగునీటి రంగాన్ని మరింత పటిష్టం చేయాలి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రైతాంగం సంక్షేమంలో సాగునీటి సంఘాలు కీల కపాత్ర పోషించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా రాజమహేం ద్రవరం పార్టీ కార్యాలయంలో ఆదివారం తనను కలిసిన నీటి సంఘాల కార్యవర్గాలకు ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ... రైతాంగ అభివృద్ధికి సాగునీటి సంఘాలు సమష్టిగా కృషి చేయాలన్నారు. రైతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, నియోజకవర్గంలో చాగల్నాడు ఎత్తిపోతల పథకం ప్రతిష్టాత్మకమై నదని, వేలాది ఎకరాల ఆయక ట్టుకు సాగు నీరందించడంలో కీలకంగా మారిందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. తొర్రిగడ్డ పంపింగ్ స్కీమ్, పుష్కర నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, పాలకవర్గాలను ఎమ్మెల్యే అభినందించారు.



# పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం మరువరానిది : ముప్పిడి



పొట్టి శ్రీరాములు ప్రాణార్పణతో ఉభయ రాష్ట్రాలలో తెలుగు ప్రజలంతా ఒక్కటిగా స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కొవ్వూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మట్టే ప్రసాద్ అధ్యక్షతన మెయిన్‌రోడ్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణారావు ముఖ్యఅతిథులుగా పాల్గొని జాతిపిత మహాత్మగాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలతో నివాళు లర్పించారు. అనంతరం వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం ఎన్నటికి మరువరానిది. 1952లో మద్రాసులో బులుసు సాంబమూర్తి నివాసంలో శ్రీరాములు చేపట్టిన దీక్ష ఫలితంగానే ఆం ధ్రప్రదేశ్ ఏర్పాటు అయ్యిందన్నారు. పొట్టి శ్రీరా ములు, మహాత్మగాంధీ, అల్లూరి సీతారామరాజు, బీఆర్ అంబేద్కర్ వంటి మహనీయులంతా జాతీయ నాయకులని, వారందరికీ కులాల ముద్ర వేయడం దురదృష్టకరమన్నారు. ఆర్యవైశ్య సంఘం నాయకుడు మద్దుల సత్యనారాయణ మా ట్లాడుతూ పొట్టి శ్రీరాములు మరణించిన రోజు డిసెంబరు 15ను ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, దాయన రామకృష్ణ, పెనుమాక జయరాజు, కొల్లేపర శ్రీనివాస్, తుమ్మలపల్లి రమేష్, మద్దుల నాని, కోణాల కిషోర్, నాళం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలి : కోండ్రు



రాజాం (చైతన్యరథం): రాష్ట్రంలో గుంతలు లేనిరోడ్లను తీర్చిదిద్దేందుకు కుటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఇందుకు ప్రజలు మద్దతుగా ఉండాలని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహనరావు కోరారు. అమదాలవలస -రేగిడి గ్రామాలకు పీఆర్ కింద మంజూరైన రూ.70 లక్షలతో బీటీ రోడ్డుపనులకు శంకుస్థాపన చేశారు. దేవుదళ, కొమిరి, లక్ష్మీపురం, అంబాడ తదితర గ్రామాల కార్యకర్తల కుటుంబాలను పరామర్శలతోపాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొమిరిలో జైభీమ్ యువజన సంఘం ఏర్పాటుచేసిన కార్య క్రమంలో అంబేద్కర్ విగ్రహాన్ని టీడీపీ నాయకుడు జగదీష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఐదేళ్ల పాలనలో పంచాయతీ నిధులు రూ.13వేల కోట్లను దారి మళ్లించి గ్రామ పరిపాలనను నిర్వీర్యం చేశారని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆక్షేపించారు. రాజాంలోని పాలకొండ రోడ్డులో ఎస్సీల వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఆయన వెంట రేగిడి, రాజాం టీడీపీ నాయకులు దూబ ధర్మారావు, కిమిడి అశోక్‌కుమార్, కర్ణేన మహేష్, గిరడ సింహాచలం, గురవాన రమేష్, మజ్జి శ్రీనివాసరావు, ధనంజయ్, గొలివిందల శ్రీనివాసరావు, గురవాన నారాయణరావు, మద్దు హరి ఉన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

● 17 మంది లబ్ధిదారులకు రూ.12,94,435 లక్షలు అందజేసిన బందారు సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): వైద్య ఖర్చుల రీయంబర్స్‌మెంట్ నిమిత్తం దరఖాస్తు చేసుకున్న పలువురికి వాడపాలెం కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బందారు సత్యానందరావు సోమవారం చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో కోట నాగేశ్వరరావు, రావులపాలెం రూ.1,00,000. చిక్కాల సాయి చైతన్య, గోపాలపురం గ్రామం రూ.43911. అల్లాడి నాగరత్నం, ముమ్మిడివరప్పాడు గ్రామం రూ.32,900. సఖినేటిపల్లి మోహన్ నాగ వెంకట సత్య రామరాజు, రావులపాలెం గ్రామం రూ.58705. నాయుడు సత్యనారాయణ, ముమ్మిడివరప్పాడు గ్రామం రూ.32,100. పట్టపగల సోనీశ్రీ శివ సాకేత్, రావులపాలెం గ్రామం రూ.35,000. వడ్డి సందీప్, బిక్కవోలు గ్రామం రూ.40,3753. శ్రీఘుగొల్లపు సావిత్రి, వాడపాలెం గ్రామం రూ.15,640. దూనబోయిన వరుణ్ సాయి సందీప్, పెద్దగుళ్లపాలెం గ్రామం రూ.37,477. తోట వైష్ణవి, వాడపల్లి గ్రామం రూ.1,52,620. మెర్ల లక్ష్మి దుర్గ, మెర్లపాలెం గ్రామం రూ.37,378. కరుటూరి వెంకటరావు, అంకంపాలెం గ్రామం రూ.37,900. భోగవరపు సోమరాజు, అంకంపాలెం గ్రామం రూ.22,284. పార్వతిన వీర వెంకట రామారావు, మడికి గ్రామం రూ.81,000. మేడిశెట్టి అన్నవరం, పెదపల్ల గ్రామం రూ.94,319. ఆకుల సత్య హరీష్, చొప్పెల్ల గ్రామం రూ.45,000. రేగానా సీతమహాలక్ష్మి, ఆలమూరు గ్రామం రూ.64,448. చొప్పున పదిహేడు మందికి గాను రూ.12,94,435 నిధులకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, కరుటూరి నరసింహారావు, మెర్ల గోపాలస్వామి, తోటకూర సుబ్బరాజు, వాసంశెట్టి సత్యనారాయణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి

● రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రెవెన్యూ శాఖాపరంగా బాధ్యతలు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో మీ భూమి - మీ హక్కు పేరిట నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ సిబ్బంది అధికారుల పర్యవేక్షణలో పని చేయాలని సూచించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మీ భూమి-మీ హక్కు పేరుతో శ్రీకారం చుట్టింది. ప్రతి ఉద్యోగి భాగస్వామ్యమై రెవెన్యూ శాఖను పటిష్ఠం చేయాలన్నారు.

భూ అక్రమణలు, సరిహద్దు వివాదాలు, మ్యుటేషన్లు, భూరికార్డుల్లో మార్పుచేర్పుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు అందుకున్న 45 రోజుల్లో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ఓ పక్క కొనసాగిస్తూనే ప్రజల ఆస్తుల రక్షణకు తమ కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కాగా ఎన్నో ఏళ్లుగా అర్బన్ తహసీల్దార్ కార్యాలయం పాత భవనంలోనే ఉందని, వర్షం వచ్చే సమయాల్లో అక్కడి అధికారులు, సిబ్బంది, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల కొత్త భవనం నిమిత్తం తమకు ఒక వినతి పత్రం అందచేస్తే నూతన భవనం నిర్మాణానికి కావాల్సిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పర్యటనకు వచ్చిన నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యువనేత దాసరి శ్యామ్ చంద్రశేషు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రిని కొరినట్లు శేషు తెలిపారు.



## అమృత్, జల్‌జీవన్‌తో ఇంటింటికీ మంచినీరు

### వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో జీవీ ప్రజా దర్బార్... వెల్లువెత్తిన వినతులు



అమరావతి (చైతన్యరథం): అమృత్, జల్‌జీవన్ పథకాల ద్వారా రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరు అందించే బృహత్ కార్యాన్ని త్వరలోనే నెరవేర్చబోతున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. జగన్ రూ.10.50 లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టిపోయినా ఆ వడ్డీలు, వాయిదాలు కడుతూనే సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళు_న్నారని తెలిపారు. సీఎం అభివృద్ధి, సంక్షేమంతో పాటు శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రౌడీయిజం, గంజాయి, డ్రగ్స్ మాఫియాలపై ఉక్కుపాదం మోపడమే అందుకు నిదర్శనం అన్నారు. వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలు వింటూ భరోసా కల్పించారు. వాటిపై పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు తక్షణమే పరిష్కరించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జీవీ ప్రజదర్బార్‌కు వచ్చే ఫిర్యాదుల్లో అత్యధికం వైకాపా అయిదేళ్ల పాలన అరాచకాలపైనే ఉండడం జగన్ మాఫియారాజ్‌కు ఉదాహరణగా చెప్పారు. ప్రజా సమస్యలు, భూకబ్జాల కేసులు, భూదురాక్రమణలు, సహా కోకొల్లలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. వినుకొండలోనూ అధికారుల్నే బెదిరించి మాఫియా నడిపారని, తమ స్థలాలు లాక్కున్నారని వాపోతున్నారని అన్నారు. ఇదే సమయంలో అధికారులంతా గంజాయి, మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని భావితరాలకు అందించాలన్నదే లక్ష్యంగా పనిచేయాలన్నారు. విజన్-2047 నాటికి ప్రతీ కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త, ఇంటికో ఉద్యోగం, తలసరి ఆదాయం రూ.30 లక్షలకు పెంచడం, ఆరోగ్యాంధ్రప్రదేశ్ అన్నీ సాకారం అవుతాయన్నారు. ఇందుకు విరుద్ధంగా జగన్ సొంత ఆస్తులు పెంచుకున్నారు గానీ ఎప్పుడైనా ఇలా ప్రజా దర్బార్‌లు పెట్టి ప్రజల సమస్యలు పరిష్కరించారా అని ప్రశ్నించారు. 2014-19లో వచ్చిన వాటి టిడ్కో ఇళ్లల్లో జగన్ 2 లక్షల ఇళ్లు రద్దు చేశారని, లక్షలాది ఇళ్లు పూర్తి చేయకుండా వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆ టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వినుకొండ పట్టణం భవిష్యత్‌లో 20 లక్షల జనాభా స్థాయికి చేరనుందని, అదే స్థాయిలో మౌలిక వసతులు పెంచుతామన్నారు.

బస్ షెల్టర్ల నిర్మాణం చేపడుతున్నామని, శివశక్తి ఫౌండేషన్, పురపాలక సంఘం సౌజన్యంతో 4 చోట్ల బస్ షెల్టర్లు నిర్మిస్తామని, ప్రజా మరుగుదొడ్లను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామని అన్నారు. 2మురుగు నీటి శుద్ధి కేంద్రాలను మంజూరు చేయించామని, మురుగునీరు వాగుల్లో, తాగునీటిలో కలిసి కలుషితం కాకుండా శుద్ధి చేస్తామన్నారు. అమృత్ పథకం కింద ఇంటింటికీ మంచినీటిని అందించేలా శాశ్వత తాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామన్నారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ పింఛన్లు, ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇస్తామని, ఇళ్ల స్థలాలు లేనివారికి కూడా ప్రభుత్వం ద్వారా భూసేకరణ చేసి ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. గత తెదేపా హయాంలో వినుకొండో అర్బన్ హౌసింగ్ పథకం కింద 4,020 ఇళ్లు తీసుకొస్తే వాటిలో 2 వేలకుపైగా ఇళ్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వాటిని మళ్లీ తీసుకొచ్చి పేదలకు నిర్మించి ఇస్తామన్నారు. ఎన్నెస్పీ మైదానాన్ని కూడా అభివృద్ధి చేస్తామని, కొండ మీద గుడి అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.2 కోట్లు ఇచ్చారని, తితిదే కల్యాణ మండపానికి రూ.3 కోట్లు, షాదీఖానాకు రూ.3.50 కోట్లు మంజూరు చేశారన్నారు. వాటికి మాస్టర్ ప్రణాళిక సిద్ధం కావడానికి 2 నెలల సమయం పడుతుందన్నారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు, మిగిలిన సమయమంతా అభివృద్ధిపైనే దృష్టి
- వెల్వడంలో సీసీ డ్రెయిన్ల పనులు ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



మైలవరం (చైతన్యరథం): రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, ఎన్నికల సమయంలోనే రాజకీయాలు తప్ప, మిగతా సమయం అంతా అభివృద్ధిపైనే దృష్టి పెడుతున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలో సిమెంటు డ్రైనేజీ నిర్మాణ పనులకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు సోమవారం శంకుస్థాపన చేశారు. వెల్వడం గ్రామ ప్రముఖులు దాత డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి సొంత నిధులతో గ్రామం మొత్తం నూరుశాతం మిగిలిపోయిన సిమెంట్ డ్రెయిన్లను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొన్నారు. వెల్వడం గ్రామ ప్రముఖులు, లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ... జన్మభూమిపై మమకారంతో తన స్వగ్రామమైన వెల్వడంలో ప్రవాస భారతీయులు లకిరెడ్డి హనిమిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ ప్రజల తరపున హనిమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. లకిరెడ్డి కుటుంబ సేవలను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఇతర గ్రామాల్లో కూడా ప్రవాస భారతీయులు ముందుకు వచ్చి వారి స్వగ్రామాల అభివృద్ధికి చేయూతనందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ కుక్కల రామ్మోహనరావు (గాంధీ) కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు కమిటీ సభ్యులు, సూపర్నెంట్ డాక్టర్ హరీష్‌తో నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ... పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్యం అందించడంతోపాటు వారికి అందించే ప్రతి వైద్య సేవలను బాధ్యతగా అన్ని స్థాయిలలో ఆసుపత్రిలో సేవలు అందించాలని సూచించారు. హాస్పిటల్ అభివృద్ధికి కావలసిన సౌకర్యాలను మెరుగు పరచడానికి కావాల్సిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎలమంచిలి వెంకటలక్ష్మి, పద్మనాభుని కుటుంబరావు, గుడిసె నాగేశ్వరరావు మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జెమిలీపై పెమ్మసాని కీలక వ్యాఖ్యలు

గుంటూరు (చైతన్యరథం): జమిలీ ఎన్నికలపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నిక మంచిదేనని అన్నారు. దేశాభివృద్ధికి ఒకేసారి ఎన్నికలు ఉపయోగపడతాయని తెలిపారు. బిల్లు పెట్టిన తర్వాత ఏముందో చూడాలని అన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు ప్రొగ్రెసివ్‌గా ఉంటాయని తెలిపారు. వీవీఐటీలో గూగుల్ ఏఐ స్కిల్లింగ్ సెంటర్‌ను ఇవాళ(ఆదివారం) కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు.ఎక్కువ మంది బిల్లుకు మద్దతు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. స్కిల్ హబ్‌గా ఏపీని తయారు చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే గూగుల్‌తో ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. వీవీఐటీలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు ద్వారా ఐటీలో మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అంతర్జాతీయంగా ఏపీకి సంబంధాలు ఏర్పాడతాయని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.



## నూతన రాజ్యసభ సభ్యులతో చైర్మన్‌ను కలిసిన ఎంపిశివనాథ్



ఢిల్లీ/విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్య సభకు నూతనంగా ఎన్నికైన సానా సతీష్‌బాబు, బీద మస్తాన్, ఆర్. కృష్ణయ్యల ప్రమాణా స్వీకార కార్యక్రమాన్ని రాజ్యసభలో ఎంపి కేశినేని శివనాథ్ ఎన్డీయే ఎంపిలతో కలిసి వీక్షించారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు రాజసభ్య సభ్యులతో రాజ్యసభ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ జగదీప్ దన్‌ఖడ్, కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాలను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రాజ్య సభ ఎంపీలు సానా సతీష్ బాబు, బీద మస్తాన్, ఆర్. కృష్ణయ్యలకు కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయులు, సీఎం రమేష్, దగ్గుబాటి పురందేశ్వరి, హరీష్ మాథుర్, దగ్గుమళ్ల ప్రసాదరావు, మాగుంట శ్రీనివాసులురెడ్డి, బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.

## నేడు మంగళగిరిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన

మంగళగిరి (చైతన్యరథం): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర పర్యటన ఖరారైంది. ఈ నెల 17న మంగళగిరిలో జరగనున్న ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ముందుగా ఉదయం 11.30 గంటలకు విజయవాడ చేరుకుని 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఈ స్నాతకోత్సవంలో 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పట్టాలు ప్రదానం చేయనున్నారు. ప్రత్యేకంగా నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలను అందించనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో మంగళగిరి పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి సాయంత్రం 4.15కు విజయవాడ నుంచి హైదరాబాద్ బయల్దేరుతారని అధికార వర్గాలు ప్రకటించాయి.



## అల్పపీడనం ఎఫెక్ట్ మూడు రోజుల పాటు వర్షాలు

దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా పయనించి, మరింత బలపడుతూ తమిళనాడు వైపు కదులుతోంది. దీని ప్రభావం రాగల మూడు రోజులు దక్షిణ కోస్తాంధ్రాలో ఒకటి రెండు చోట్ల భారీగా, ఉత్తర కోస్తాలో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని చెప్తున్నారు. దీని ప్రభావంతో మంగళవారం నుంచి గురువారం వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. మంగళవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో, బుధవారం నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, పశ్చిమగోదావరి, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని అంచనా వేస్తోంది.

# విద్యాభివృద్ధికి పెద్దపీట

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు అర్చన విద్యాసంస్థలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన రెండవ బ్యాచ్ శిక్షణా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌లు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే భాషలో బోధించి వారిని మంచి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

గతంలో ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇకనుంచి అలాంటి సమస్యలు కూటమి ప్రభుత్వంలో ఉండవన్నారు. ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ మధ్య జరిగిన ఉపాధ్యాయుని మృతి సంఘటనలో రాష్ట్ర ప్రభుత్వ వెంటనే స్పందించి బాధితులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. ఇలా ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ప్రభుత్వం ముందుండి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి ప్రభుత్వం పది కాలాలపాటు ఉండేందుకు ఉపాధ్యాయులందరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసులు, ఆంజనేయులు నాయుడు, రాజశేఖర్, జయచంద్ర, వెంకట శివారెడ్డి, వెంకటసుబ్బయ్య, పీడీలు వీరాంజి , రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విలువలు తెలిసిన ప్రజానాయకుడు శ్రీరాములు

**- దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాళి**



నెల్లూరు (చైతన్యరథం): విలువలతో కూడిన రాజకీయాలు చేసి ప్రజల కోసం చివరికి వరకు పనిచేసిన శ్రీరాములు ఆదర్శంగా నిలుస్తారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు 28వ వర్ధంతి సందర్భంగా దర్శి పట్టణం, గడియార స్తంభం వద్ద నందమూరి తారక రామారావు, నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ శాసనసభుడు నారపుశెట్టి పాపారావు , టీడీపీ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ రాజకీయాలలో సంపాదన కోసం అక్రమాలు, దౌర్జన్యాలు, దాడులు చేస్తున్న వైసీపీ వంటి పార్టీల రాజకీయాలు చూడాల్సి రావడం విచారకరమన్నారు. ఆనాడు తమ తాతయ్య గొట్టిపాటి హనుమంతరావుతో కలిసి పనిచేసిన నారపుశెట్టి శ్రీరాములు గురించి తాతగారు చెప్తుంటే విన్నానన్నారు. ఆనాడు హనుమంతరావు, శ్రీరాములు, దర్శి ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఇప్పటికీ చెప్పుకుంటారన్నారు. అందుకే రాజకీయాలలో నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తూ సామాన్య కార్యకర్తలా ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల్లో తిరిగారన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా ప్రజలు ఆనాడు రెండుసార్లు శాసనసభ్యులుగా గెలిపించారన్నారు. శ్రీరాములు అకాల మరణంతో ఆయన తనయుడు పాపారావును కూడా దర్శి శాసనసభ్యులుగా ప్రజలు ఆదరించారన్నారు. వారి స్ఫూరితో ఈనాటి తరం అభివృద్ధి ఎజెండాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర పెద్దల సహకారంతో కూటమి ప్రభుత్వంలో దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దగలిగినప్పుడే వారికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల టీడీపీ అధ్యక్షుడు, వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను సహించేది లేదు

**- నిర్మించిన వారిపై కఠిన చర్యలు**
**- పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు**
**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



రాయచోటి, (చైతన్యరథం) : రాయచోటి పట్టణంలో అక్రమ కట్టడాలు నిర్మిస్తే సహించేది లేదని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం రాయచోటి మండల పరిధిలోని ఎగువ అబ్బవరం హరిజనవాడలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పట్టణంలో అక్రమ కట్టడాలపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీలో భూ అక్రమాలు, అక్రమ కట్టడాలు గతంలో అధికంగా జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీలకు అతీతంగా భూ ఆక్రమణలను నివారించి పేదలకు న్యాయం చేస్తామన్నారు. కొంతమంది ప్రభుత్వానికి నష్టం కలిగించే విధంగా అనుమతి లేకుండా ఆరు అంతస్తుల అపార్ట్మెంట్లు కడుతున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకునేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.

గతంలో రాయచోటి పట్టణం మాండవ్య నది ఒడ్డున వెలసిందని ఆ నదిని ఆక్రమించుకొని బిల్డింగులు అపార్ట్మెంట్లు కట్టడం జరిగిందన్నారు. కొంతమంది బఫర్ జోన్ కూడా వదలకుండా కోట్లాది రూపాయలు వెచ్చించి భవనాలు కట్టడం జరుగుతుందని ఇవన్నీ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. చాలామంది టాక్స్ కట్టకుండా ప్లాన్ అప్రూవల్ లేకుండా ప్రభుత్వ భూముల్లో బిల్డింగులు కట్టడం సహించేది లేదన్నారు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే నదీ పరివాహక ప్రాంతాలలో కట్టడాలు కట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఇలా చేయడం మంచిది కాదన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె (చైతన్యరథం) : అమ్మ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నీరుగట్టు వారి పల్లిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ప్రారంభించారు. స్థానిక వివేకానంద మున్సిపల్ హై స్కూల్ సమీపంలో అమ్మ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ద్వారా 45 యూనిట్లు రక్తాన్న దాతల నుండి సేకరించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ అమ్మ సర్వీస్ సొసైటీ ఫౌండర్ మదక సుబ్రహ్మణ్యం సేవలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని, 2022లో సొసైటీని స్థాపించారని, నాగేశ్వర, రెడ్డి శేఖర, గణేష్, గుణశేఖర్, జై కృష్ణ స్వచ్ఛంద సంస్థ ద్వారా భవన నిర్మాణ కార్మికుల పిల్లలను చదివించడం, పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు బ్యాగులు పంపిణీ చేయడం, అనాథ ఆశ్రమాలలో ఉన్నటువంటి నిరాశ్రయులకు కావలసిన



నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం, మొక్కలు నాటే కార్యక్రమాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా మదనపల్లె పట్టణంలో సేవలందిస్తున్న సొసైటీ సభ్యులను ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభినందించారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి ధ్యేయం

**- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు, (చైతన్యరథం) : కొమరోలు మండలం సూరవారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు సేవా కేంద్రం, మహిళా డైరీ సంఘం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగారిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. నూతన భవనాలను పరిశీలించి సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం సభలో మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు అందచేయటంలో ప్రతి ఒక్కరూ వారధిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వర్గాల శ్రేయస్సును సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. గిద్దలూరు నియోజకవర్గాన్ని, కొమరోలు మండలాన్ని అభివృద్ధి చేయటంలో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీడీఓ మస్తాన్ వలి, పంచాయతీరాజ్ డిఈ సుబ్బారెడ్డి, తహసీల్దార్



భాగ్యలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి బొర్రా వెంకటరత్నం, మండల వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ బోయిల్ల బాలిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

**- అధికారులతో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సమీక్ష**



పలమనేరు, (చైతన్యరథం): పలమనేరు పట్టణంలో అభివృద్ధి అటకెక్కిందని, అధికా రులు అలసత్వం వీడి దృష్టి సాధించాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి అధికారులను ఆదేశించారు. పలమనేరులోని తన కార్యాలయం లో సోమవారం రెవెన్యూ మున్సిపల్ అధికారు లతో అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా పట్టణంలో చేపట్టదలచిన ఎస్ టి పి ప్లాంటు, టౌన్ హాలు, బస్ షెల్టర్ల ఏర్పాటు, ఆర్వో ప్లాంట్ లు, పైప్ లైన్ పనులు మరియు షాపింగ్ గదుల ఏర్పాటు తదితర పనుల పురోగతిపై ఆయన అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో అధికారులు ఇచ్చిన వివరణపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. పనులు ప్రతిపాదనలకే పరిమితమయ్యాయని వెంటనే జరిగేలా చూడాలన్నారు. రెవిన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పట్టణంలో అభివృద్ధి మార్పు కనిపించేలా కృషి చేయాలని కోరారు. ఇక వచ్చే వేసవిలో తాగునీటి సమస్యను ఎదుర్కొనేం దుకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికలతో నీటి ఎద్దడిని అధిగమించాలని సూచించారు. ప్రధా నంగా గంగన్న శిరస్సు ప్రాజెక్టు పనులను పూర్తి చేసుకుంటే పూర్తిస్థాయిలో పట్టణ నీటి సమస్యను అధిగమించేందుకు వీలుంటుందని దానిపై దృష్టి సారించాలన్నారు. పట్టణ శివారులలోని గంటావూరు, గద్దురు కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షలో తహసిల్దార్ ఇన్బనాధన్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, టిపిఓ ఇందిరా, మున్సిపల్ సర్వేయర్ ఆంజనేయులతో పాటు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా వేదిక

◆ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పష్టీకరణ

అమడగూరు (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించే సామర్థ్యం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లభించడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి వైపు వెళ్లేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని గుర్తు చేశారు. గ్రామాల్లో కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేకపోయారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లోనే పుట్టపర్తి నియోజకవర్గంలోని ఒక్కొక్క మండలానికి 3 కోట్ల చొప్పున మొత్తం 20 కోట్లు రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆమడగూరు మండలంలో గతంలో సైన్స్ సిటీ పేరుతో అప్పటి ప్రభుత్వం సేకరించిన 1100 ఎకరాలలో ఈ ప్రాంత వాసులకు ఈ ప్రభుత్వంలో ఉపాధి కల్పించేలా పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పల్లె కుటుంబాన్ని 30 ఏళ్లుగా ఆదరించి గెలిపించినందుకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బిజెపి, జనసేన సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని తెలిపారు.



మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందన్నారు. అంతకుముందు మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు, ఆడపిల్లలకు ఆస్తి హక్కు వంటి సంస్కరణలు తీసుకొచ్చిన చరిత్ర అన్న నందమూరి తారకరామారావుకు దక్కుతుందన్నారు. ఈరోజు మహిళలు రాజకీయాల్లో రాణిస్తున్నారంటే ఎన్టీఆర్ కారణమన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో 3000 రూపాయలు ఉన్న పెన్షన్ వెయ్యి పెంచి 4 వేలు ప్రతి ఇంటి వద్దకు సాయంత్రం లోపు అందజేస్తోందనీ తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులు నింపడమే ఎమ్మెల్యే ఆశయమని మాజీ మంత్రి తెలిపారు. అతి త్వరలో నూతన రేషన్ కార్డులు , పెన్షన్లు, కొత్త ఇళ్లు, ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్డీవో శర్మ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తగాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి వ్యక్తి ఉండడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి తోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితోపాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి ఆర్డీఓ వెంకట సన్యాసి శర్మ తహసీల్దార్ రామ్నాథ్‌రెడ్డి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కూటమి పార్టీ నాయకులు, టీడీపీ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు మహిళాధ్యక్షురాలు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధులకు బియ్యం, మంచాలు అందజేత

అమడుగురు సమీపంలోని శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఆయుర్వేదిక్ డాక్టర్ సిరి ఆధ్వర్యంలో అందించిన 7 ఇనుప మంచాలతోపాటు టీడీపీ నాయకుడు రామచంద్రారెడ్డి అందించిన బియ్యం ప్యాకెట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వృద్ధులకు పంపిణీ చేశారు. దీంతోపాటు వృద్ధులకు బ్రెడ్లు, వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై వెంకట్ నారాయణ, మండల టీడీపీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ఓడి చెరువు మండల టీడీపీ కన్వీనర్ జయచంద్ర, పుట్టపర్తి నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షుడు నిజాం వలి , పండ్లు బ్రెడ్లు దాత చంద్ర , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వలిపి సోమశేఖర్, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ్ జ్యోతి , అమడగూరు మండల టీడీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో మహిళా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయండి

◆చేనేత మహిళలకు ఉపాధి కల్పించండి

◆పరిశ్రమల శాఖ మంత్రి

కొండపల్లి శ్రీనివాస్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి



పెనుకొండ (చైతన్యరథం): ధర్మవరంలో మహిళా ఇండస్ట్రియల్ పార్క్, స్టిచ్చింగ్ యూనిట్ పరిశ్రమ ఏర్పాటు చేసి ఆర్థికంగా చితికిపోయిన చేనేత కుటుంబాల మహిళలకు ఉపాధి కల్పించాలని ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితతో కలసి విజ్ఞప్తి చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం పెనుకొండకు వచ్చిన మంత్రి శ్రీనివాస్‌ను పరిటాల శ్రీరామ్ కలిసి ధర్మవరం ప్రాంతంలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ధర్మవరం చేనేత రంగం గత కొన్ని సంవత్సరాలుగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోందన్నారు. ముడిసరుకు ధరలు పెరిగి.. గిట్టుబాటు ధరలు తగ్గిపోయి చేనేత రంగం కుదేలైందన్నారు. ఒక్క ధర్మవరం పట్టణంలోనే 50వేల కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయన్నారు. చేనేత వృత్తిలో కీలకంగా ఉన్న మహిళలకు ప్రస్తుతం ఉపాధి లేకుండా పోయిందన్నారు. వారు ఆర్థికసాయం అడగకుండా తమకు ఉపాధి చూపించాలని కోరుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సుమారు 20వేల మందికి పైగా మహిళలకు ఉపాధి కల్పించాలన్నారు. అందుకే వీరందరికీ ఉపయోగపడేలా మహిళా ఇండస్ట్రియల్ పార్క్, స్టిచ్చింగ్ యూనిట్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలు విన్న తర్వాత కచ్చితంగా ఈ ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. చేనేతలను కూడా ఆదుకునే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని కొండపల్లి శ్రీనివాస్ పరిటాల శ్రీరామ్‌తో అన్నారు.



# హెచ్ఎల్‌సి కాలువ మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల (చైతన్యరథం): శింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం చింతకుంట గ్రామ సమీపంలో 14.7 కెఎం వద్ద హెచ్.ఎల్.సి కాలువ మరమ్మతు పనులను సోమవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అధికారులు, స్థానిక రైతులతో కలసి పరిశీలించారు. అనంతరం యస్. కొండాపురం వద్దనున్న కాలువ గేటును పరిశీలించారు. ఈ గేటు ద్వారా ఎంత పరిమాణం నీటి శాతాన్ని పుట్లూరు చెరువుకు విడుదల చేయాలనే అంశంపై అధికారులతో చర్చించారు. అలాగే ముచ్చుకోట 97, 98 కెఎం హెచ్.ఎల్.సి కాలువ వద్ద సుబ్బరాయుడు సాగర్‌కు నీటి డివైడింగ్‌ను పరిశీలించారు. సుబ్బరాయసాగర్ నిండిన తర్వాత ముచ్చుకోట రిజర్వాయర్‌కు నీరు చేరేందుకు డివైడింగ్ ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఇంకా ఎక్కడైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టి నీటి ప్రవాహానికి ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

# సోలార్ ప్లాంట్‌కు భూమిపూజ

◆ఆళ్లగడ్డ చరిత్రలో ఇది గుర్తుండిపోయే రోజు

◆ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టీకరణ

ఆళ్లగడ్డ (చైతన్యరథం): ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లిలో రూ.400 కోట్ల నిధులతో ఆళ్లగడ్డ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా సోలార్ ఇండస్ట్రీ ప్లాంటును నిర్మించడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం గోవింద పల్లెలో సోలార్ ప్లాంట్ భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, టీడీపీ సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ, మా అమ్మ శోభనాగిరెడ్డి జయంతి, నా కొడుకు వీరనాగిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ ఇండస్ట్రీకి భూమిపూజ చేయడం చాలా సంతోషంగా ఉందని, ఆళ్లగడ్డ చరిత్రలో ఇది గుర్తుండిపోయే రోజు అని అన్నారు.



ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా 5 వేల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తానని తాను హామీ ఇచ్చిన మాట విని చాలామంది ఎన్నో రకాలుగా అనుకున్నారని, కానీ ఆరు నెలలు పూర్తికాకముందే సోలార్ ప్రాజెక్టును ఆళ్లగడ్డకు తీసుకురావడం, ఇందులో 300 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంతటా ఎస్ఎఇఎల్ కంపెనీవారు పదిచోట్ల ఈ సోలార్ ప్లాంట్ నిర్మాణం కోసం సీఎం చంద్రబాబు నాయుడు, లోకేష్‌తో మాట్లాడగా ఆ పది సోలార్ ప్లాంట్లలో ఆళ్లగడ్డకు ఒకటి కేటాయించడం ఆళ్లగడ్డ నిరుద్యోగ యువతీ యువకులకు శుభవార్త అన్నారు.

ఆళ్లగడ్డలో నిరుద్యోగ యువతీ యువకులకు మాట ఇచ్చిన ప్రకారం హామీలన్ని నెరవేరుస్తామన్నారు. ఈ ఇండస్ట్రీ ఇక్కడ ఏర్పాటుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

# టీడీపీలో చేరిన బూదిలి ఎంపీటీసీ మంజు

పెనుకొండ (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం బూదిలి పంచాయతీకి చెందిన వైసీపీ ఎంపీటీసీ మంజు ఆ పార్టీని వీడి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా మంత్రి సవిత ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేడు లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లులు!



న్యూఢిల్లీ: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు సమాచారం. మంగళవారం నాడు లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు.

వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాలు (సవరణ బిల్లు)ను సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌సభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది.



# అమర జవాన్లకు ప్రముఖుల నివాళి

న్యూఢిల్లీ: నేడు విజయ్ దివస్.. దేశ చరిత్రలో మర్చిపోలేని రోజు ఇది. 1971 యుద్ధంలో భారత్ పాకిస్తాన్‌పై విజయం సాధించింది. సరిగ్గా 53 ఏళ్ల క్రితం పాకిస్తాన్ నడ్డివిరిచి పాక్ నుంచి బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించడంలో భారత సైన్యం కీలక పాత్ర పోషించింది. 1971లో తూర్పు పాకిస్తాన్‌లో మొదలైన స్వాతంత్ర్య పోరు భారత్-పాక్ మధ్య యుద్ధానికి దారి తీసింది. భారత సైన్యం పాక్‌ను ఓడించి, బంగ్లాదేశ్ అవతరణకు కారణమైంది. ఆ విజయానికి గుర్తుగా భారత్ ఏటా డిసెంబర్ 16న 'విజయ్ దివస్' నిర్వహిస్తోంది.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ , రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ప్రముఖులు యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళు లర్పించారు. ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ వద్ద రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞపకాలను గుర్తు చేసుకుంటూ నేతలు ఎక్స్ వేదికగా ట్వీట్లు చేశారు.

నేడు విజయ్ దివస్. 1971 యుద్ధంలో అలుపెరగని ధైర్యాన్ని ప్రదర్శించి, భారతదేశానికి విజయాన్ని అందించిన మన వీర జవాన్లకు నివాళులర్పిస్తున్నాను. ఈ యుద్ధంలో ప్రాణ త్యాగం చేసిన జవాన్ల కథలు ప్రతి భారతీయుడికీ స్ఫూర్తినిస్తాయి : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

# కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారు

### ◆ కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ధ్వజం



న్యూఢిల్లీ: భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ చేపట్టారు. అధికార పక్షం తరపున కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని దుయ్యబట్టారు. "రెండో ప్రపంచ యుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాంగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకొని నిలబడింది. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచి వేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోంది" అని సీతారామన్ మండిపడ్డారు. ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. "కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి.. కుటుంబం కోసం ఈ ప్రక్రియను ఉపయోగించారు" అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని బీజేపీ చీఫ్, కేంద్ర మంత్రి జేపీ నడ్డా విమర్శించారు.



# ఆగని రైతుల ఆందోళన

### ◆ ట్రాక్టర్లపై ర్యాలీగా శంభూ సరిహద్దుకు..

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ సరిహద్దులో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. సోమవారం పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్‌లపై శంభూ సరిహద్దుకు బయలుదేరారు. దీంతో భద్రతా బలగాలు శంభూ సరిహద్దులో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్దతు ధర సహా పలు డిమాండ్ల పరిష్కారం కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. దీంతో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు.

# ఇండోర్‌లో యాచకులకు డబ్బులిస్తే కేసులే!

ఇండోర్: యాచకులు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం అనేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే భిక్షాటనను నిషేధించిన జిల్లా అధికారులు.. యాచకులకు సాయం చేసే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భిక్షాటన చేసేవారికి డబ్బులిచ్చే వారిపైనా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తామని ప్రకటించారు. జనవరి 1, 2025 నుంచి ఈ నిబంధనలు



అమలు చేస్తామని చెప్పారు. " ఇండోర్ నగరాన్ని యాచకులు లేని ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. ఇందులో భాగంగా డిసెంబర్ చివరి వరకు వీటిపై అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తాం. జనవరి 1 నుంచి యాచకులకు ఎవరైనా డబ్బులు ఇస్తున్నట్లు కనిపిస్తే వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తాం" అని ఇండోర్ కలెక్టర్ ఆశిశ్ సింగ్ హెచ్చరించారు. భిక్షాటన చేస్తున్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.

# సీఎం అయ్యాక అభిప్రాయం మారిపోయిందా?

### ◆ ఒమర్ అబ్దుల్లా తీరుపై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ ఆగ్రహం

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను నిందించడాన్ని వదిలేసి ఫలితాలను అంగీకరించాలని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ అభ్యంతరం తెలిపారు. ఎన్నికల్లో ఈవీఎంలను ఉపయోగించడం వల్ల అవకతవకలు జరిగినట్లు ఆరోపించినది ఇండియా మిత్రపక్షాలైన సమాజ్‌వాదీ పార్టీ, ఎన్సీపీ (ఎస్పీ), శివసేన (యూబీటీ) నేతలే అని ఆయన పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ తీర్మానం ఎన్నికల కమిషన్ గురించి మాత్రమే ప్రస్తావించిందని అన్నారు. ఒమర్ అబ్దుల్లా తాను ఎదుర్కొన్న వాస్తవాలను గుర్తుంచుకొని మాట్లాడాలని.. తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. ఇన్నాళ్లు కూటమిలో ఒకరిగా ఉన్న ఒమర్ ముఖ్యమంత్రి అయ్యాక భాగస్వాములతో ఈవిధంగా ఎందుకు ప్రవర్తిస్తున్నారు. అని ప్రశ్నించారు.

ఇటీవల జరిగిన హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం పొందిన అనంతరం ఇండియా కూటమి నేతలు మాట్లాడుతూ ఓటింగ్ ప్రక్రియలో ఈవీఎంల వినియోగం వల్ల అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఎన్నికల్లో ఇకపై బ్యాలెట్ పేపర్ ఉపయోగించాలని డిమాండ్ చేశారు. వారి ఆరోపణలను ఖండించిన బీజేపీ మీరు గెలిస్తే ఈవీఎంలు మంచివి.. ఓడిపోతే కాదా అంటూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మిత్రపక్షానికి చెందిన ఒమర్ అబ్దుల్లా ఆ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటం గమనార్హం. దీంతో ఇండియా కూటమిలో తలెత్తుతున్న చీలికలు మరోసారి బయటపడ్డాయని బీజేపీ నేతలు పేర్కొంటున్నారు.



ఆదివారం పీటీఐ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. 'పార్లమెంటులో వంద మందికి పైగా సభ్యులు అదే ఈవీఎంలతో మీ పార్టీ తరఫున నెగ్గినప్పుడు దానిని ఘన విజయంగా తీసుకున్నారు. ఇప్పుడు మీరు అనుకున్న ఫలితాలు రాకపోయేసరికి ఈవీఎంలను నిందిస్తున్నారు. పక్షపాతంతో కాకుండా సిద్ధాంతాల ఆధారంగానే నేను మాట్లాడుతున్నా ఓటింగు విధానంపై విశ్వాసం లేనప్పుడు ఎన్నికల్లో పోటీ చేయకూడదు. ఈవీఎంలతో ఏదైనా సమస్య ఉంటే దానిపై పోరాటం చేయాలి. ఫలితాలకు ఈవీఎంలతో సంబంధం లేదు. ఓటర్లు ఒకసారి మనల్ని ఎన్నుకుంటారు. మరోసారి ఎన్నుకోరు. నేనే దీనికి ఉదాహరణ. లోక్‌సభ ఎన్నికల్లో నేను ఓడిపోయాను. సెప్టెంబరులో అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ విజయం సాధించాను. యంత్రాలను నేనెప్పుడూ ఆడిపోసుకోలేదు" అని అన్నారు.

